


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

ఆదివారం మార్చి 24 2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరా యణం - శిశిర ఋతువుఫాల్గుణ మాసం - శుక్ల పక్షంతిది :చతుర్దశిఉ9.28 వరకువారం : ఆదివారం (భానువాసరే)నక్షత్రం : పుబ్బ ఉ7.21 వరకుయోగం : గండం రా8.19 వరకు కరణం : వణిజ ఉ9.28 వరకుతదుపరి విష్ఠి రా10.32 వరకుగంటలు: 23.21 - 5.07దుర్ముహూర్తము : సా4.30 - 5.18అమృతకాలం ఉ:02.00 - 3.46రాహుకాలం : 4.30-6.00యమగండ/కేతుకాలం : మ12.00 - 1.30

సర్వేజనా సుఖినో భవంతు - శుభమస్తు

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 175 వైఎస్ఆర్/కడప ఆదివారం 24 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 175 YSR/KADAPA Sunday, 24 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'డ్రూక్ గ్యాల్పో' అందుకున్న మోదీ




థింపు: మార్చి 23 (తరణం బ్యూరో)భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి భూటాన్ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'డ్రూక్ గ్యాల్పో' ను ప్రదానం చేశారుభూటాన్‌లో రెండు రోజుల అధికార పర్యటన కోసం శుక్రవారంనాడిక్కడకు విచ్చేసిన మోదీ.. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్ (%జీఱస్త్రవవ ఖష్త్రవయిథీ చీఱవ్రస్త్రవవశ్రీ ఔఱఅస్త్రష్ట్రబఱష%)ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాంగ్‌చుక్ చేతుల మీదుగా మోదీ ఈ అత్యున్నత పౌర పురస్కారం అందుకున్నారు. ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేయడం, కోవిడ్ సమయంలో తొలి విడతలోనే 5,00,000 టీకాలను అందజేయడం వంటి చర్యలు తీసుకున్నందుకు మోదీకి ఈ అవార్డును ప్రదానం చేశారు. భూటాన్ దేశపు అత్యున్నత పౌర పురస్కారం అందుకున్న తొలి విదేశీ ప్రధాని నరేంద్ర మోదీ కావడం విశేషం.భూటాన్ రాజు 114వ నేషనల్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా 2021 డిసెంబర్ 17న మోదీకి " 'డ్రూక్ గ్యాల్పో" అవార్డును ప్రకటించారు. అయితే ఆ తర్వాత అనివార్య కారణాలతో మోదీ అక్కడకు వెళ్లలేకపోయారు. జాతీయ, ప్రాంతీయ, గ్లోబల్ నాయకత్వానికి ప్రతీకగా మోదీ నిలిచారని, ఆయన ఆధ్వర్యంలో ఇండియా ప్రపంచంలోనే అత్యంత వేగవంతంగా ఆర్థికాభివృద్ధి సాధించిందని, 2030 నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని భూటాన్ ఒక అధికారిక ప్రకటనలో ప్రశంసించింది. టెక్నాలజీ, ఇన్నొవేషన్ రంగంలో ఇండియాను డైనమిక్ దేశంగా మోదీ తీర్చిదిద్దుతున్నారని తెలిపింది.140 కోట్ల భారతీయులకు అంకితంఅత్యున్నత పురస్కారం అందుకున్న సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఇరుదేశాల మధ్య అనాదిగా సత్సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. తాను 2014లో ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత భూటాన్ పర్యటించినప్పుడు సొంతదేశంలోనే ఉన్న అనుభూతి కలిగిందన్నారు. పదేళ్ల క్రితం తనకు భూటాన్‌లో లభించిన సాదర స్వాగతం ఎన్నటికీ మరువలేనని చెప్పారు "ఈరోజు నా జీవితంలో ఒక బిగ్ డే. భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం అందుకున్నారు. ప్రతి అవార్డుకు ప్రత్యేకత ఉంటుంది. కానీ విదేశీ గడ్డపై ఒక అవార్డు తీసుకున్నప్పుడు ఇరుదేశాలు సరైన మార్గంలో పయనిస్తున్నాయనే స్పష్టమైన సంకేతాలను ఇస్తుంది. ఈ పురస్కారం ప్రతి ఒక్క భారతీయునికి చెందుతుంది. 140 కోట్ల భారతీయులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నాను" అని మోదీ హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

## కేజ్రీవాల్ అరెస్ట్.. 26న ప్రధాని మోదీ ఇంటి ముట్టడి




ఢిల్లీ: మార్చి 23 (తరణం బ్యూరో)ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 26న ప్రధానమంత్రి ఇంటి ముట్టడికి ఆమ్ ఆద్మీ పార్టీ పిలుపునిచ్చింది.ఢిల్లీ ఆప్ కన్వీనర్ గోపాల్ రాయ్ మీడియాతో మాట్లాడుతూ.. శనివారం(మార్చి 23) ఢిల్లీలోని హహీదీ పార్క్‌న ఉంచి ప్రజా ఉద్యమం ప్రారంభమవుతుందని తెలిపారు. పంజాబ్ సీఎం భఘవంత్ మాన్‌తోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు అంతదర ఈ నిరసనల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఇండియా కూటమి నేతలు కూడా ఆందోళనల్లో పాల్గొంటారని వెల్లడించారు,.24న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తామని, 25న తమ పార్టీ హెూలీ పండుగను జరుపుకోబోదని తెలిపారు. మార్చి 26న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడి చేయనున్నట్లు పేర్కొన్నారు. కేజ్రీవాల్ అరెస్టుపై దేశవ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబుకుతున్నందున, మోదీ ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆప్ తన పోరాటం

ఉధృతం చేసేందుకు సిద్ధమైనట్లు వెల్లడించారు. మరోవైపు సీఎం కేజ్రీవాల్ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆప్ దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. కేంద్రంలోని అధికార బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢిల్లీలోని ఐటీవో జంక్షన్ వద్ద ఆందోళనకు దిగిన ఆప్ మంత్రులు అతిషీ, సౌరవ్ భరద్వాజ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పంజాబ్ విద్యా శాఖ మంత్రి హర్జోత్ సింగ్ బైన్స్‌ను కూడా అదుపులోకి తీసుకొన్నారు. ఆందోళనలను అదుపులోకి తెచ్చేందుకు పారామిలటరీ సిబ్బందిని రంగంలోకి దింపారు. ఆ ప్రాంతంలో 144 సెక్షన్‌ను విధించారు. ఈడీ ప్రధాన కార్యాలయం, బీజేపీ ఆఫీస్‌ల వద్ద భారీగా బలగాలను మోహరించారు.

## మాస్కోలో ఉగ్రదాడి ఘటన.. నెలక్రితమే హెచ్చరించిన అమెరికా




వాషింగ్టన్: మార్చి 23 (తరణం బ్యూరో)రష్యా రాజధాని మాస్కో లో జరిగిన భీకర ఉగ్రదాడి తో యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లోకి ముష్కరులు జరిపిన కాల్పుల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు.ఈ దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ప్రకటించుకుంది. అయితే, ఈ ఘటనపై అగ్రరాజ్యం అమెరికా . గతంలోనే రష్యాను హెచ్చరించడం గమనార్హం.మాస్కో ఘటనపై వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి అడ్రియెన్నీ వాట్సన్ మీడియాతో మాట్లాడారు. "మాస్కోలో ప్రణాళికాబద్ధమైన ఉగ్రదాడి జరిగే అవకాశముందని దాదాపు నెల రోజుల క్రితం అమెరికా ప్రభుత్వానికి నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రదేశాలను లక్ష్యంగా ఈ దాడులు జరగొచ్చని తెలిసింది. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులతో పంచుకుంది. సామూహిక హత్యలు, కిడ్నాప్‌ల వంటి ముప్పుల గురించి నిఘా వర్గాల నుంచి సమాచారం అందిన వెంటనే అమెరికా ఆ దేశాలను అలర్ట్ చేస్తుంది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ పాలసీని బైడెన్ సర్కారు విధిగా పాటిస్తోంది" అని వాట్సన్ వెల్లడించారురష్యాకు అండగా ఉంటాం: మోదీఈ

ఉగ్రదాడి ఘటనను భారత ప్రధాని నరేంద్రమోదీ తీవ్రంగా ఖండించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రష్యా ప్రజలకు భారత ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. బాధిత కుటుంబాలు త్వరగా ఈ బాధ నుంచి బయటపడాలని, క్షతగాత్రులు కోలుకోవాలని ఆకాంక్షించారు.శుక్రవారం రాత్రి మాస్కోలోని అతిపెద్ద కాన్సర్ట్ హాల్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సాయుధ ముష్కరులు హాల్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో 60 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 145 మందికి పైగా గాయపడ్డారు. పోలీసులు అక్కడకు చేరుకునేలోపే వారు పారిపోయారు. దుండుగుల్లో ఒకరిని పట్టుకున్నట్లు సమాచారం. గత రెండు దశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి ఇది.

## పోలీసు అధికారిపై కేజ్రీవాల్ ఆరోపణలు.



ఢిల్లీ: మార్చి 23 (తరణం బ్యూరో)ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు తనతో దురుసుగా ప్రవర్తించారని ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. గతంలో తమనేత మనీశ్ సిసోదియా ను బలవంతంగా లాక్కెళ్లింది కూడా ఆయనేనని వెల్లడించారురౌజ్‌అవెన్యూ కోర్టులో సమర్పించిన అప్లికేషన్‌లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి ఆయన్ను తొలగించాలని కోరారు. అయితే ఈడీ సిబ్బంది తనతో మర్యాదగానే ప్రవర్తించారని వెల్లడించారు. ఈడీ వేసిన రిమాండ్ పిటిషన్ విచారణలో భాగంగా శుక్రవారం కేజ్రీవాల్‌ను రౌజ్‌అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చారు. ఆ సమయంలో అసిస్టెంట్ కమిషనర్ ఏకే సింగ్ తనతో దురుసుగా ప్రవర్తించారని సీఎం వెల్లడించారు. గతంలోనూ ఆ అధికారిపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. అప్పట్లో వాదనల అనంతరం కోర్టు గది నుంచి సిసోదియాను బయటకు తీసుకువస్తుండగా.. మీడియా ఆయన్ను చుట్టుముట్టింది. అప్పుడు సింగ్ విలేకర్ల ఫోన్లను తోసేశారు. "రౌస్ అవెన్యూ కోర్టులో సిసోదియాతో ఓ పోలీసు దురుసుగా ప్రవర్తించారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలి" అని ఢిల్లీ మంత్రి అతిషి డిమాండ్ చేశారు. ఆ దృశ్యాలపై కేజ్రీవాల్ ) స్పందిస్తూ.. "మనీశ్‌జీతో ఇలా దురుసుగా ప్రవర్తించే అధికారం పోలీసులకు ఉందా? లేదంటే ఇలా చేయమని పోలీసులను ఎవరైనా ఆదేశిస్తున్నారా?" అంటూ కేంద్రంపై పరోక్షంగా మండిపడిన సంగతి తెలిసిందే.

## ఏపీలో కూటమికి 160కిపైగా అసెంబ్లీ సీట్లు వస్తాయి : చంద్రబాబు



విజయవాడ : మార్చి 23 (తరణం బ్యూరో)ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక అనేది చాలా కీలకమని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేలా కసరత్తు చేశామని చెప్పారు.సమర్థులైన వ్యక్తులను ఎంపిక చేయకపోతే ప్రజల ఆమోదం ఉండదన్నారు. తెదేపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు విజయవాడలో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన, భాజపా నేతలు కూడా హాజరయ్యారు. ఇందులో చంద్రబాబు పాల్గొని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు."ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో రౌడీయిజం, అధికార దుర్వినియోగం కనబడుతోంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులంతా అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నాం. పద్ధతి ప్రకారం రాజకీయం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్. పొత్తులో భాగంగా 31 మందికి సీట్లు ఇవ్వలేకపోయాం. వాళ్లు చేసిన త్యాగం నేనెప్పుడూ మరచిపోను. సీట్లు రాని అభ్యర్థుల బాగోగులు మేం చూసుకుంటాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అవకాశం కల్పిస్తాం. మూడు పార్టీల పొత్తు తర్వాత చాలా జాగ్రత్తగా అభ్యర్థులను ఎంపిక చేశాం. నిలబెట్టిన అభ్యర్థి గెలవాలనేదే కూటమి లక్ష్యం""ఎన్డీయే కేంద్రంలో 400కుపైగా లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తుంది. రాష్ట్రంలో కూటమికి 160కిపైగా అసెంబ్లీ సీట్లు వస్తాయి. కడప ఎంపీ సీటును మనమే గెలవబోతున్నాం. ఆ పార్టీ అభ్యర్థి.. ఈ పార్టీ అభ్యర్థి అని చూడొద్దు. అందరూ ఎన్డీయే అభ్యర్థులుగానే భావించాలి. మూడు పార్టీలు వేసే పునాది.. 30 ఏళ్ల భవిష్యత్తుకు నాంది పలకాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు."ఐదేళ్లలో జగన్ ఇంత ఘోరంగా రాజకీయాలు చేస్తారనుకోలేదు. ఇలాంటి వ్యక్తిని నా జీవితంలో చూడలేదు. ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి వేధించడం మొదలుపెట్టారు. అబద్ధాలు చెప్పి మరోసారి గెలవాలని జగన్ ప్రయత్నిస్తున్నారు. విశాఖలో కంటెయినర్ దొరికితే తెదేపాపై విమర్శలు చేస్తారా? బ్రెజిల్ అధ్యక్షుడు ఎన్నిక కాగానే విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. డ్రగ్స్ మాఫియాను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. చేసేది, చేయించేది వైకాపా" అని చంద్రబాబు మండిపడ్డారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా: ఏప్రిల్ 2, 3 తేదీల్లో బస్సు యాత్ర



తిరుపతి: మార్చి 23 (తరణం బ్యూరో)ఈ నెల 27న మేమంతా సిద్ధం పేరుతో సీఎం జగన్ బస్సు యాత్ర ప్రారంభమవుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వచ్చే నెల 2, 3, తేదీల్లో బస్సు యాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు.మూడో తేదీ సాయంత్రం తిరుపతి పార్లమెంట్ పరిధిలో బస్సు యాత్ర ప్రారంభమవుతుందని, తిరుపతి పార్లమెంట్ పరిధిలో శ్రీకాళహస్తి, నాయుడుపేటలో బహిరంగ సభలు ఉంటాయని తెలిపారు.గతంలో సిద్ధం సభలు విజయవంతంగా జరిగాయన్నారు. ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, నంద్యాలలో బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. మార్చి 30 గుత్తిలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఏప్రిల్ 1న కదిరిలో ఇఫ్తార్ విందు, ఏప్రిల్ 2న పీలేరులో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. 3, 4 తేదీల్లో చిత్తూరు, తిరుపతి జిల్లాలో 'మేము సిద్దం' సభలు నిర్వహిస్తామన్నారు. సభలు విజయవంతం చేసేందుకు అన్ని నియోజక వర్గాలు నాయకులు, కార్యకర్తలు సిద్దం గా ఉన్నారని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

# మసీదు నిర్మాణంలో నేను ఒక కూలీనే...

## పుట్టిన ఊరికి రుణం తీర్చడం నా బాధ్యత ..39వార్డు కోటవీధిలో కుల పెద్దలను కలిసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



(విశాఖపట్నం.మార్చి23, తరణం ప్రతినిధి)దక్షిణ నియోజకవర్గంలో 39 వ వార్డు కోటవీధిలో పుట్టి పెరిగానని,అక్కడి మసీదు నిర్మాణంలో ఇటుక పేర్చినవాడిలో నేను ఒక కూలీనేనని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గుర్తుచేసుకున్నారు.39 వ వార్డులో ముస్లిం,జాలరి కుల పెద్దలను ఆత్మీయ కలయిక కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు.సాదరంగా ఆహ్వానించి మిమ్మల్ని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, ప్రజాసేవలో గణేష్ కుమార్నుమించిన వారు లేరని దక్షిణలో వాసుపల్లి గెలుపు అంటే ప్రజల గెలుపు అని విశ్వసించారు. అనంతరం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ తాత,నాన్న తో తిరిగిన వారిని కూడా పలకరించడం జరిగిందని,వారి చూపిస్తున్న ఆదరణ రుణం తీర్చుకోలేనిదన్నారు.పుట్టి పెరిగిన ఊరిలో తనకి ఇంతటి స్థాయినిచ్చిన ప్రజలకు సేవ చేసుకోవడం తన బాధ్యత అన్నారు.ఈ రాష్ట్రానికి మరో పాతికేళ్లు జగన్మోహన్ రెడ్డి నాయకత్వం అవసరమన్నారు. ఓటమి ఒప్పుకున్న పవన్, మోడీలతో జతకట్టిన చంద్రబాబు చేస్తున్న కుళ్ళి రాజకీయాలను మనమంతా తిప్ప కొట్టాలని కోరారు.మరో పాతికేళ్లు జగన్మోహన్ రెడ్డినిముఖ్యమంత్రిగా చేసుకుంటునే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని అన్నారు.మసీదు తో పాటు ఇంటి అమ్మవార్లను దర్శించుకుని పెద్దలు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో 39వార్డు వైసీపీ నాయకులు,వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరి నోట ఒకటే మాట...

## వచ్చేది టీడీపీయే...గెలిచేది నారాయణే... దోమల సమస్య పరిష్కారం నారాయణకే సాధ్యం... మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి





నెల్లూరు మార్చి 23(తరణం బ్యూరో )అందరి నోట ఒకటే మాట...వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే...గెలిచేది నారాయణ సారేనని చెబుతుండడం నిజంగా చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి అన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా...రమాదేవి నెల్లూరు నగరం 40వ డివిజన్లోని మినీ ఫంక్షన్ హాల్ ఖుద్దుస్ నగర్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా ఆమెకి స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమాదేవి డివిజన్లోని ఇంటింటికెళ్లి...ముస్లిం సోదర సోదరీమణులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ...వారితో మమేకమై హిందీలోనే మాట్లాడుతూ...వారి సమస్యలను తెలుసుకోవడం...అదే విధంగా ఓ టిఫిన్ దుకాణంలో స్వయంగా ఆమె దోసెలు పోయడం... అందరిని ఆకట్టుకుంది. అనంతరం పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు. డివిజన్లోఏఇంటికెళ్లినా...2024లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని...వేరే పార్టీ కూడా రాకూడదని...తప్పకుండా ఈ సారి నారాయణ సారే గెలవాలని ప్రజలే చెబుతుండడం చాలా ఆనందంగా ఉందన్నారు. నారాయణ సార్ వస్తేనే... దోమల సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఈ డివిజన్లో దోమల సమస్య అధికంగా ఉందని, రాత్రి అయితే...మనుషుల మధ్యలో దోమలను చూడమని...దోమల మధ్యలో మనుషులను చూడాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. ఈ సమస్య నుంచి ప్రజలందరూ బయట పడాలంటే...అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి కావాలన్నారు. ఈ సిస్టమ్ ను పూర్తి చేసి...దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దుతానని...ఆల్ రెడీ ప్రజలందరికి నారాయణ సార్ వాగ్దానం చేసి ఉన్నారని...సార్ ఒక సారి మాట ఇస్తే...అది ఖచ్చితంగా చేస్తారన్న నమ్మకం మాకుందని...అందుకనే ఈ సారి సైకిల్ గుర్తుకే ఓట్లేసి...మా సార్ ని గెలిపించుకుంటామని చెబుతుండడం శుభపరిణామన్నారు. ఒకప్పుడు నెల్లూరు ఎలా ఉండేదో...నారాయణ మంత్రి అయినప్పుడు నెల్లూరు ఎలా అభివృద్ధి చేశారన్నది మాకు తెలుసునని ప్రజలే చెబుతున్నారన్నారు. ఈ డివిజన్లో అధిక శాతం ముస్లిం సోదరులే నివసిస్తున్నారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో వారందరూ ఉపవాస దీక్షలు చేస్తున్నారని చెప్పారు. ఏ ఇంటికెళ్లినా...ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని... నెల్లూరుని స్మార్ట్ సిటీ గా నారాయణ తీర్చిదిద్దడం తథ్యమని ఆమె ప్రజలకి హామీ ఇచ్చారు.

# విద్యాకాషాయకరణ,ప్రైవేటీకరణ,కేంద్రీకరణలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## -సి.ఎ.ఎ,ఎన్.ఆర్.సి,ఎన్.పి.ఆర్ లను రద్దుచేయాలి. పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఘనంగా కామ్రేడ్ భగత్ సింగ్ -93వ వర్ధంతి వేడుకలు. -పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి జి శ్రీనాథ్ యాదవ్.



కడప, చిన్న చౌక్, మార్చి-23-(తరణం విలేఖరి)-కామ్రేడ్ భగత్ సింగ్ 93వ వర్ధంతి కడపనగరంలోని పి డి ఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో శనివారము పూలమాలలువేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ..కేంద్రంలో మోడీసర్కార్ నూతన జాతీయ విద్యావిధానం 2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయికారణ, కార్పోరేటికరణ చేస్తున్నదని అన్నారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేవిధంగా యూజీసీని రద్దుచేసి కుట్రచేస్తున్నదని, ఇప్పటికే విశ్వవిద్యాలయాల్లో ప్రగతిశీల విద్యార్థులపై మతోన్మాద దాడులు పెరుగుతున్నాయని,సి.ఎ.ఎ,ఎన్.ఆర్.సి.,ఎన్.పిఆర్.లకు వ్యతిరేకంగా జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ విద్యార్థులు పెద్దఎత్తున ఉద్యమిస్తే వాళ్లపై మతోన్మాదులు దాడిచేశారని,మనరాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలుచేసి 4000 పైగా పాఠశాలలు మూసివేతకు గురి చేశారని తెలిపారు, 9వేల పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్నాయని,ఇటువంటి తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు యువకులు, ప్రగతిశీలశక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నగర సహాయకార్యదర్శి మనోజ్, శంకర్,ఆలీ,అంజి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ విజయానికి రజకులు అండగా ఉంటారు.

## ఉమ్మడి పార్టీ ల అభ్యర్థి షాజహాన్ బాషా తో కలసి పనిచేస్తాం. రజకుల కు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన చంద్రబాబు కు కృతజ్ఞతలు.





మదనపల్లి మార్చి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తెలుగుదేశం పార్టీ విజయానికి రజకులు అండగా ఉంటారని టిడిపి రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి అన్నారు. శనివారం తెలుగు దేశం పార్టీ మదనపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు మునలి కుంట నాగయ్య తో కలసి రామ్మూర్తి త్వరలో జరిగే శాసన సభ ఎన్నికల్లో రజకుల కు రాజకీయంగా అవకాశం కల్పించిన పార్టీ కి, అధినేత చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. మదనపల్లి నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీ ల అభ్యర్థి షాజహాన్ బాషా తో కలసి పనిచేసి గెలిపించు కొంటామని తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక టొమోటో మార్కెట్ యార్డ్ వద్ద మదనపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు మునలి కుంట నాగయ్య, టిడిపి రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి లు పార్టీ ఆదేశాలు మేరకు అభ్యర్థి గెలుపు కోసం జాతి ని చైతన్యపర్చడం పైన సమావేశమయ్యారు. అనంతరం సిటియం శివ, రమణ, రెడ్డెప్ప, వెంకటా చలపతి, ఎస్టేట్ రమణ, శివ ప్రసాద్, ఆనంద్ లతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ఇంటికి వెళ్లి అయన కు గజమాల వేసి, దుశ్యాలువ తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగ నున్న శాసన సభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం క్రియా శీలకంగా పని చేస్తామని పేర్కొన్నారు. అలాగే రజకులు టిడిపి తోనే వున్నారని స్పష్టం చేశారు. రజకుల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే అన్నారు. అలాగే రజకుల కు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన చంద్రబాబు కు కృతజ్ఞతలు చెప్పారు.

# టీడీపీ నాయకులతో ఎన్నికల వ్యూహం పై చర్చిస్తున్న కొణతాల రామకృష్ణ



(అనకాపల్లి.మార్చి23,తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ సభ్యులు అనకాపల్లి పట్టణ శాఖ ముఖ్య నాయకులతో శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో కొణతాల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణ రావు ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణంలో ఎన్నికల వ్యూహంపై చర్చించారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.గతంలో మున్సిపల్ వార్డుల తెలుగుదేశం జనసేన బిజెపి సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా ఇంటింటి ప్రచార కార్యక్రమాలు సభలు సమావేశాలు ఈ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ ఆయా వార్డు పరిధిలో మూడు పార్టీల ముఖ్య నాయకులు కస్టర్ల ఇన్చార్జి బూత్ కన్వీనర్లు పాత వార్డ్ కమిటీల సభ్యులు తెలుగుదేశం అనుబంధ సంస్థలు మహిళా సంఘాలు ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులు మూడు పార్టీల సానుభూతిపరులు అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని రామకృష్ణ నాగ జగదీష్ నారాయణరావు నిర్ణయించారని దానికి తగిన విధంగా సమాచారాన్ని జనసేన పార్టీ కార్యాలయం నుండి వార్డులో ఉన్న అందరి నాయకులకు సమాచారము అందిస్తారని వెంకటరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ ఉపాధ్యక్షులు కుప్పిలి జగన్ బోడి వెంకటరావు కాండ్రేగుల సత్యనారాయణ బొడ్డేడ మురళి గుడాల సత్యనారాయణ,మల్ల గణేష్ డివివి అప్పారావు దొడ్డి జగదీశ్వరరావు కొరిబిల్లి మహాలక్ష్మి నాయుడు సాలపు నాయుడు కొమ్మర్తి నారాయణరావు కోయిలాడ గణేష్ విల్లూరి రమణబాబు జంప మల్లికార్జునరావు బుద్ధ శ్రీనివాసరావు పొలిమేర నాయుడు దూలం ప్రసాద్ పెంటకోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వైసీపీ నేతలు ఎన్నికల ప్రచారం



సిద్దవటం మార్చి 23-(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతీ రాజంపేట అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి కి మద్దతుగా రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి సోదరుడు అనిల్ కుమార్ రెడ్డి,వైసీపీ ఇంచార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి స్థానిక నాయకులు జానకి రామయ్య,మేకపాటి సుబ్బారెడ్డి,యం.పి.టి.సి శివయ్య నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథరెడ్డిని గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గూడూరు లో నీటి కష్టాలు.. తీరేది ఎప్పుడో....

## గూడూరు పాత బస్టాండ్ ఖాళీ బిందేలతో నిరసన చేపట్టిన మాజీ ఎమ్మెల్యే సతీమణి సంధ్యారాణి,మహిళలు..

నెల్లూరు మార్చి 23(తరణం బ్యూరో )గత వారం రోజులుగా గూడూరు పట్టణంలో తాగునీటి సరఫరా లేదని, దీంతో ప్రజలు బిందెలు పట్టుకొని నీటి కోసం పరుగులు తీస్తున్నారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి తెలిపారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి అద్వర్యంలో నాయకులు,మహిళలు ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో మహిళలు, నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.గత కొద్ది రోజులుగా పట్టణ ప్రజలు దాహార్తితో అల్లాడుతున్నారని, తాగునీటి సరఫరా చేయాలని వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి మాట్లాడుతూ.. గత వారం రోజులుగా పట్టణంలో తాగు నీరు సక్రమంగా రావడం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనేక వార్డుల్లో కాలువల శుభ్రం చేయడం లేదని, వీధి దీపాలు సంవత్సరాల తరబడి వెలగకపోయినా పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఆదివారం లోగా నీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆమె కోరారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ నిరసనలో కార్యక్రమంలో పార్టీ నాయకులు లీలావతి, మట్టం శ్రావణి, భారతి, సుబ్బమ్మ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాల్లో రాజీ కాలేదని తప్పుడు కేసులో ఇరికించారు

## అరుణ ,మందరం వేణు ఆగడాలను సాగనివ్వం
## మీడియా సమావేశంలో మోదుగుల పెంచలయ్య



రాజంపేట.మార్చి.23 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణం ఎర్రబెల్లి సర్వేనెంబర్ 359/2 లో ఉన్నటువంటి సుమారు 6 కోట్ల విలువచేసే 60 సెంట్లు భూ తగాదాల్లో వైసిపి నాయకుడైన మందరం గ్రామానికి చెందిన తంబెల వేణుగోపాల్ రెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారి అరుణలతో రాజీకి రాలేదని దురుద్దేశంతో తనను ఎలాగైనా ఇరికించాలని ఒక ప్రత్యేక ప్లాన్ రెడీ చేసి ఆ ప్లాన్ లో అమాయకురాలైన షర్మిలాను పావుగా వాడుకొని తనపై అక్రమంగా కేసులు బనాయించి ఇరికించారని ఇంతకుమించి మరొకటి ఏమీ లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుగుల పెంచలయ్య శనివారం మీడియా సమావేశంలో తెలిపారు. భువనగిరి పల్లి గ్రామానికి చెందిన ఎం. ఎల్. నారాయణ అనే వ్యక్తి గత ఐదు నెలల క్రితం అతని సిమెంటు దుకాణం వద్ద కు రియల్ ఎస్టేట్ వ్యాపారి అరుణ ఇంటిలో పనిచేస్తున్న షర్మిల అనే మహిళను తీసుకొచ్చి తనకు పరిచయం చేసి ఈమె బేల్దారి మేస్త్రి పని చేస్తుందని మీకు సంబంధించిన బేల్దారి పనులు ఏవైనా ఉంటే ఆమెకు ఇవ్వాలని చెప్పగా నేను ఆమెకు భవన నిర్మాణం పనులను అప్పగిస్తానని నోటి మాటల ద్వారా ఒప్పందం చేసుకున్నామన్నారు. తర్వాత కొద్ది రోజులకు ఆమె తన వద్దకు వచ్చి మొదటగా 10000వేలు అడ్వాన్సుగా తీసుకొని తిరిగి నాలుగు రోజుల్లో వెనక్కి ఇచ్చేసిందన్నారు. తర్వాత మళ్లీ వచ్చి తన బిడ్డల చదువు కోసం ఫీజు కట్టాలని 25000 తీసుకెళ్లింది అన్నారు. తర్వాత తనకు భవన నిర్మాణ పనులు చేయలేదని ఆ డబ్బులు తిరిగి ఇవ్వలేదన్నారు. డబ్బులు అడగగా లేదు బేల్దారులను పంపిస్తానని వెంటనే మీకు భవన నిర్మాణ పనులను పూర్తి చేయిస్తానని తెలిపిందన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం తనకు ఆరుసార్లు ఫోన్ చేసి బేల్దారులు వచ్చారు ఒకసారి వచ్చి మాట్లాడుకోమని కోరారని తెలిపారు. అప్పటికి తాను మా బంధువులు చనిపోయారు అక్కడికి వెళుతున్నాను రేపు

ఉదయం వచ్చి మాట్లాడుతానని చెప్పినప్పటికీ ఆమె వినకుండా ఇప్పటికే లేట్ అయింది సారీ ప్లీజ్ ఒక్కసారి మా ఇంటికి వచ్చి బేల్దారులతో మాట్లాడి వెళ్ళండి అని రిక్వెస్ట్ చేసుకోవడంతో తాను ఆమె ఇంటికి వెళ్లాను అన్నారు. ఇంటికి వెళ్ళగానే ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి నన్ను లోపలికి తోసేసి గదిలో బంధించి బయటకు రాకుండా చేశారని తెలిపారు. తర్వాత కొద్దిసేపటికే ఆర్ఎస్ రోడ్లో ఫర్నిచర్ దుకాణం నిర్వహిస్తున్న రమేష్ అనే వ్యక్తి పోలీసులు తీసుకొచ్చి ముందుగా పెంచలయ్య ఫోను సీజ్ చేయండి చేయండి అంటూ పోలీసులుపై ఒత్తిడి తెచ్చారని తెలిపారు. తర్వాత పోలీస్ స్టేషన్ కి వెళ్దామని చెప్పారన్నారు. తర్వాత తనను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారని అక్కడ నేను జరిగిన విషయాన్ని పోలీసులకు స్పష్టంగా , వాయిస్ రికార్డులు,ఆధారాలతోసహా వివరించానని చెప్పారు. తర్వాత రమేష్ తన దగ్గరకు వచ్చి కేసు లేకుండా చేయాలంటే షర్మిలాకు మూడు లక్షలు , పోలీసులకు మరొక మూడు లక్షలు ఇవ్వాలని నాపై ఒత్తిడి తెచ్చారన్నారు. అందుకు తాను ససే మీర అనడంతో తనపై తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. దీనికంతటికీ కారణం వైసిపి నాయకుడు మందరం వేణుగోపాల్ రెడ్డి, అరుణలే నని ఆయన తెలిపారు. ఇటీవల మందరం వేణుగోపాల్ రెడ్డి తనకు సంబంధించిన ఆరు కోట్ల విలువ చేసే భూమిని కాజేయాలని ఉద్దేశంతో ఎం.ఎల్ నారాయణ ద్వారా కొన్ని పంచాయతీలు చేశారని తెలిపారు. ఈ విషయం కోర్టులో ఉండగా తాను పంచాయతీకి ఒప్పుకోనని అనడంతో వారు తనని ఏమి చేసుకోలేక షర్మిల ను పావుగా వాడుకొని ఆమె ద్వారా కేసును పెట్టించి నన్ను ఇరికించారని తెలిపారు. మందరం వేణు ఇసుక దందాలు చేస్తూ కోట్లాది రూపాయలు అక్రమంగా దండుకున్నారని ఆరోపించారు అదేవిధంగా చక్రాలు మడుగు సమీపంలో కొన్ని సంవత్సరాలుగా పేదల గుడిసెలు వేసుకుని ఉంటే వారిపై దౌర్జన్యం చేసి ఇటీవల రౌడీలను పెట్టి గుడిసెలను ధ్వంసం చేశారని ఈ విషయం పోలీస్ స్టేషన్ కూడా వెళ్లిందని తెలిపారు. ఆ సమయంలో భాజపా రాష్ట్ర నాయకులు నాగోత రమేష్ నాయుడు కూడా వెళ్లి పంచాయతీ చేశారని తెలిపారు. అదేవిధంగా భువనగిరి పల్లి ఆర్చి సమీపంలో మరికొందరి పేదల భూములను ఆక్రమించారని ఆరోపించారు. అంతేకాకుండా అత్తిరాల మడుగు సమీపంలోని దిగు ప్రాంతంలో పంట పొలాలకు వెళ్లే పంట కాలువలను అటవీశాఖ సంబంధించిన భూములు దర్జాగా ఆక్రమించి వారి అనుచరులకు ఇచ్చారని తెలిపారు .ఈ విషయాలన్నీ పత్రికల్లో ఆధారాలతో సహా వార్తలు వెలువడ్డాయని , వీటిపై రెవెన్యూ అధికారులు కూడా విచారణ కూడా చేపట్టారని తెలిపారు. వేణు ఆగడాలు రాజంపేటలో రోజుకు రోజుకు మితిమీరుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని తర్వాత మందరం వేణు, రియల్ ఎస్టేట్ వ్యాపారి అరుణ ఆగడాలను ఎటువంటి పరిస్థితుల్లో సాగనివ్వమని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి ఫర్నిచర్ షాప్ యజమాని రమేష్, అరుణ, మందరం వేణుగోపాల్ రెడ్డి ల పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు.

# ఎన్నికలు కోడ్ ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు...

## తహసీల్దార్ శ్రీనివాసులు



నెల్లూరు మార్చి 23(తరణం బ్యూరో )ఎన్నికల సంఘం ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని,లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు.చిల్లకూరులోని మండల కార్యాలయంలో అధికారులు,సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. చిల్లకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల కోడ్ అమలుపై వివిధ శాఖల అధికారులు,సిబ్బందితో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న తహసిల్దార్ శ్రీనివాసులు కోడ్ లో పాటించాల్సిన నియమ నిబంధనలపై వివరించారు.అనంతరం తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ..ఎన్నికల కోడ్ అమలులో ఉందని,రాజకీయ పార్టీలకు సంబంధించిన సమావేశాలు కానీ, జెండాలు కానీ ప్రభుత్వ భవనాలు,దేవాలయాలు,మసీదులు,చర్చిల్లో

ఉండకూడదని తెలిపారు.ఎక్కడైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఆయన వివరించారు.ఈ సమావేశంలో ఎంపిడివో భానుమూర్తి,ఆర్.ఐ రమ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు కంటి పరీక్షలు..

## ఏవో శివకుమార్
## డాక్టర్ శ్రావణి





నెల్లూరు మార్చి 23(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని గులించర్ల సచివాలయంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వివిధ వ్యాధులకు సంబందించిన రోగులను వైద్యులు పరీక్షించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సైదాపురం మండలంలోని గులించర్ల గ్రామ సచివాలయంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్లు శ్రావణి, మేఘన పాల్గొని రోగులకు కంటి పరీక్షలతో ఇతర పరీక్షలు నిర్వహించి అవగాహన కలిగించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. వ్యాదులున్న వారు తరచూ డాక్టర్లను కలిసి వైద్య సలహాలు పొందాలని రోగులకు సూచించారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏ.వో శివకుమార్, కార్యదర్శులు వైష్ణవి, వెంకటేశ్వర్లు, వంశీక్రిష్ణ సూపర్ వైజర్ పద్మ.పీ.హెచ్.ఎన్ పుష్పమ్మ, ఏ.ఎన్.ఎం. భవాని, సచివాలయ, వైద్య సిల్బంది పాల్గొన్నారు.

# వై కాపా ప్రభుత్వంలో పేదలకు ప్రాణాలకు విలువలు లేదు..

## మహిళలందరూ ఆర్థికంగా ముందుకెళ్లాలంటే
## టిడిపితోనే సాధ్యం..
## మాజీ సీఎం సతీమణి నారా భువనేశ్వరి





నెల్లూరు మార్చి 23(తరణం బ్యూరో )వైకాపా ప్రభుత్వంలో పేదల ప్రాణాలకు విలువ లేదని,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు.చిల్లకూరు మండలంలోని బూదనం సమీపంలో ఏర్పాటై ఉన్న హోటల్ లో నిర్వహించిన మహిళా శ్రామిక శక్తి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.చిల్లకూరు మండలంలోని బూదనం సమీపంలో ఏర్పాటై ఉన్న ఎ-ఫైవ్ హోటల్ లో తెలుగుదేశం పార్టీ అద్వర్యంలో మహిళా శ్రామిక శక్తి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి...మహిళలతో మాటా మంతి నిర్వహించారు.ఈ సమావేశంలో పలువురు మహిళలు రాష్ట్రంలో జరుగుతున్న పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. పేద ప్రజల చమట కష్టం నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు.మహిళలందరూ ఆర్థికంగా ముందుకు వెళ్ళాలంటే టిడిపితోనే సాధ్యమవుతుందన్నారు.వైకాపా ప్రభుత్వంలో పేదల ప్రాణాలకు విలువ లేదని,మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గూడూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధి పాశిం సునీల్ కుమార్,మహిళా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదం పైన పోరాడుదాం

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి



రాజంపేట.మార్చి.23 (తరణం ప్రతినిధి)భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపైన పోరాడుదాం అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహ అన్నారు. శనివారం

రాజంపేట పట్టణంలో స్థానిక ఐ టి ఐ కాలేజ్ నందు భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధ్బంగా ఎస్.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో పాల్గొని కేవలం 23 ఏళ్ల వయసులో ఈ దేశం కోసం ప్రాణా లర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ అని అన్నారు. నేడు దేశాన్ని పాలిస్తున్న బిజెపి కానీ జాతీయో ద్యమంలో ఏనాడూ పాల్గొనలేదన్నారు. దేశభక్తి ముసుగులో ప్రజలందరికీ భ్రమలు కల్పిస్తూ నిరంతరం జాతీయవాదం పేరుతో యువతను, విద్యార్థులను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. క్షమించమని ఒక్క మాట అంటే చాలు నిన్ను విడిచిపెట్టేస్తామని అన్నారు. తన తండ్రి చెబితే దానికంటే చావడం నయమని చెప్పి దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్సింగ్, రాజ్గురు, సుఖ్దేవ్లు నిజమైన దేశభక్తులు. అటువంటి దేశభక్తుల జీవితాల గురించి తెలుసుకుని వారి స్ఫూర్తితో%గా%నేటి యువత, విద్యార్థులు పోరాటం చేయాలి అన్నారు. బ్రిటిష్ దాస్య శృంఖలాల నుండి భారత దేశాన్ని విముక్తి చేయడం కోసం తన ప్రాణాలనే తృణప్రాయంగా అతి చిన్న వయసులోనే భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్లు ఉరికంబమెక్కిన రోజు మార్చి 23 అన్నారు. ఈ స్ఫూర్తితో యువతరం, విద్యార్థులు చైతన్యవంతులై భగత్సింగ్ ఆశయ సాధనకై

ఉద్యమించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్విట్టర్ డీజిల్ కోఆర్డినేటర్స్ వెంకటేశ్వర్లు, గంగయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, పట్టణ నాయకులు గౌరీ శంకర్, చెంగయ్య, సుమంత్ ,వంశీ, హరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణపై అవగాహన నిర్వహణ కార్యక్రమం



రాజంపేట.మార్చి.23 (తరణం ప్రతినిధి)స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం గత ఐదు రోజులుగా చేస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ సందర్భంగా శనివారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి వై. ప్రదీప్ కుమార్ వారి బృంద%శీ% థైక్వాండ మాస్టర్ చే పాఠశాల విద్యార్థులకు ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టైక్వాండ మాస్టర్ వలిమి సుధాకర్ విద్యార్థులను ఉద్దేశిస్తూ ఆత్మ రక్షణకై పలు సూచనలు చేసి వాటిని ఆ వ్యాయామాలను విద్యార్థులచే తిరిగి ప్రాక్టీస్ చేయించారు. పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ కొన్ని ఆటలు కార్యక్రమాలు నిర్వహించి వారి మానసిక ఉత్సాహానికి తోడ్పడే విషయంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. లక్ష్మీదేవి, ప్రొఫెసర్ కె. ఆదినారాయణ, వై ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ అభయం నిరుపేదల పాలిట వరం

## పిసిసి కార్యవర్గ సభ్యులు
## శ్రీనాథ్



రాజంపేట.మార్చి.23 (తరణం ప్రతినిధి)రాష్ట్రంలోని పేద ఆడబిడ్డలకు ప్రతి నెల 5వేల రూపాయలు ఇచ్చే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఇందిరమ్మ అభయం పథకం నిరుపేదలకు వరం లాంటిది అని పీసీసీ కార్యవర్గ సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్ అన్నారు,శనివారం రాజంపేట మండలపరిధిలో గుండ్లూరు పంచాయతీ కొనరసపల్లి ఎస్.సి కాలనీ లో ఇంటి ఇంటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లి అర్హులైన ప్రతి మహిళ వివరాలను ఇందిరమ్మ అభయం యాప్ లో అందులో పొందుపర్చడం అర్హులైన ప్రతి మహిళ వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు 5వేలు ఆర్థిక సాయం ఏడాదికి 60,000వేల రూపాయలు,5స"రాలకు 3లక్షలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది అన్నారు.వైస్సార్సీపీ, టీడీపీ కూటమి, పథకాల కన్నా ఇందిమ్మ అభయ హస్తం పథకం పేద ప్రజలకు చేయూత నిస్తుంది అని తెలిపారు,ఈ పథకం అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే హస్తం గుర్తుకు వచ్చే ఎన్నికల్లో ఓటువేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీకాంత్, డీసీసీ కార్యదర్శి పాండురంగయ్య, రాజంపేట మండల కాంగ్రెస్ నాయకులు వంశీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లో కనుమరుగైన అరుదైన సంపద.

## మండిపడ్డ ఆర్ జే వెంకటేష్.



మదనపల్లి మార్చి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడానికి నాడు నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకొని పనిచేస్తే నేడు జగన్ మోహన్ రెడ్డి అందుకు భిన్నంగా పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ అన్నారు. శనివారం మదనపల్లి పట్టణం నిమ్మనపల్లి సర్కిల్ లో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఏపీ రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే ప్రయత్నం గతంలో టిడిపి ప్రభుత్వం చేస్తే, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెట్టి ఏ రాజధానిని కూడా ప్రకటించలేని అసమర్ధ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. తెలుగు ప్రజల కళ అయిన పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేయలేక, ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో ను బూటకపు మాటలు చెప్పి ఐదు సంవత్సరాలు పబ్బం గడిపారన్నారు. ప్రపంచంలోనే అరుదైన సంపద అయిన ఎర్రచందనాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వ విఫల్యం తో నేడు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా విశాఖపట్నంలో 50వేల కోట్ల విలువచేసి 25 వేల కిలోల గంజాయిని టాస్ఫోర్స్ పట్టుకుంటే నిజాలు దాచే ప్రయత్నం చేశారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను ప్రజలందరూ గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో టిడిపి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని కాపాడుతారనే ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ భాష, నవీన్ చౌదరి, ఒంటికొండ రెడ్డప్ప, రామచంద్ర మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

- ఒంటిమిట్టల విషాదం
- రైలు కిందపడి సుబ్బారావు మృతి
- ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న తల్లి పద్మావతి, కుమార్తె వినయ
- రెవెన్యూ అధికారులు మోసం చేశారంటూ సూసైడ్ నోట్
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- సమగ్ర విచారణ చేపడతాం
- తహసిల్దారు వెంకటరమణ





ఒంటిమిట్ట మార్చి 23 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని కొత్త మాధవరం గ్రామంలో శనివారం విషాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడంతో ఒంటిమిట్ట మండలంలో విషాదఛాయలు అలముకున్నాయి. కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దగల బద్రావతి భావనారాయణ స్వామి ఆలయం వద్ద పాలెం సుబ్బారావు (45), పాలెం పద్మ( 37), పాలెం వినయ (17) నివాసం ఉండేవారు. కొత్త మాధవరం లోని తమ నివాసంలో తల్లీ కూతురు ఆత్మహత్య చేసుకొన్నారు. పాలెం పద్మా భర్త సుబ్బారావు ఒంటిమిట్ట చెరువు కట్ట సమీపములో ఉన్న రైల్వే ట్రాక్ పై ఆత్మ హత్య చేసుకొన్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు దొరికిన సూసైడ్ నోట్ ప్రకారము వివరాలు ఇలా ఉన్నాయి. తమకు ఉన్నటువంటి మూడు ఎకరాల పొలాల్ని తమ అవసరాల నిమిత్తం అమ్ముకోవాలని నిర్ణయించుకున్నారు. రికార్డులను పరిశీలించడంతో తమ పేరుతో ఉన్న పొలము శ్రావణి అనే పేరుతో ఉండడంతో ఒంటిమిట్ట తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. రెవెన్యూ సిబ్బందితో ఎన్నిసార్లు విన్నవించుకున్న తమకు లాభం చేకూరకపోవడంతో, తమకు ఉన్నటువంటి మూడు ఎకరాల పొలాన్ని రెవెన్యూ అధికారులు తారుమారు చేశారని, శ్రావణి అనే పేరుతో తమ పొలాన్ని రికార్డులలో ఎక్కించారని సూసైడ్ నోట్ లో తెలిపారు. ఇది అంతా కూడా రెవిన్యూ అధికారులు భూమి రికార్డ్ లు తారుమారు చేయడం వల్ల జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మూడు ఎకరాల పొలం అమ్ముదామంటే రికార్డులు తారుమారు చేసినట్లు మనస్థాపం చెందినట్లు సూసైడ్ నోట్ లో పేర్కొన్నారు. ఏమీ చేయలేని స్థితిలో చనిపోతున్నామని కుటుంబ సభ్యులు వాంగ్మూలం వ్రాశారు. ఘటనా స్థలానికి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తమ రాజు తన సిబ్బందితో కలిసి చేరుకున్నారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. పోలీసు అధికారులు సూసైడ్ నోట్ ను స్వాధీనం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు ఒకేసారి మరణించడానికి గల కారణాలను పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విచారణ చేపడతామని తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే కడప డిఎస్పి షరీఫ్ కొత్త మాధవరం సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. జరిగిన సంఘటన గురించి ఆరాధించారు. ఆయన స్థానిక తహసిల్దార్ ను వివరణ కోరగా ఎన్నికల విధులలో ఉన్నానని తెలిపారు. ఈ ఘటనపై విచారణ కొనసాగిస్తామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామన్నారు.

# సాలాబాదు లో ఎన్నికల ప్రచారం





ఒంటిమిట్ట మార్చి 23 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని సాలాబాదులో రాజంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాలాబాదు గ్రామంలోని ప్రతి గడపకు వెళుతూ ప్రతి ఓటరు ను కలుస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తినని అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. మీ పవిత్రమైన ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి వేయించి వారి మెజార్టీ కల్పించాలని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలు మరలా అందాలంటే ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. అలాంటి ముఖ్యమంత్రిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని వారిని కోరారు. ప్రతి ఒక్కరూవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని వైకాపా నేతలకు కోరారు. ఈ కార్యక్రమంలో పెన్నా సిమెంట్ అధినేత వేణుగోపాల్ రెడ్డి, ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ముమ్మడి వెంకట కృష్ణారెడ్డి, ముమ్మడి పాపి రెడ్డి గారి గంగిరెడ్డి, లంకా రామిరెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి, నాగం మల్లేశ్వర రెడ్డి, గంగిరెడ్డి, కూండ్ల ఓబుల్ రెడ్డి, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, అబ్బులు, అప్పి రెడ్డి చంద్రారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదులనుండి భారత దేశాన్నిలౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

## -కామనురు శ్రీనివాసులరెడ్డి.

కడప, చిన్నచౌకు, మార్చి- 23-(తరణం విలేఖరి)-మతోన్మాదులనుండి భారతదేశాన్ని,లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందామని విద్యార్థి,యువజన,రైతు,కార్మిక, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతుల సందర్భంగా కడప పాత బస్టాండ్ లోని డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యాలయంనందు మృతవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లాకార్యదర్శి వీరనాల శివకుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లాకార్యదర్శి గండి సునీల్ కుమార్, సీఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసుల రెడ్డి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డిలు మాట్లాడుతూ 1907వ సంవత్సరం లయల్పూర్ జిల్లాలో భంగా గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ చిన్నప్పటినుండే యుద్ధవీరులు, స్వాతంత్ర పోరాటయోధుల ఉద్యమాలకు ఆకర్షితులై చదువుకునే రోజులనుండే స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్నారని తెలిపారు. ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులనుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి విద్యార్థుల్ని, యువకుల్ని పెద్దఎత్తున ఉద్యమాల్లోకి తీసుకురావడంలో కీలకపాత్ర వహించారని తెలిపారు. వారి స్వార్థంకోసంకాకుండా ఈ దేశంకోసం అతిచిన్న వయసులోనే నవ్వుతూ ఉరి కంభంఎక్కిన విప్లవ వీరులు అని కొనియాడారు. ఆనాడు భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం మతాలమధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలనిచూస్తే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, అల్లూరి, చంద్రశేఖర్ ఆజాద్ లాంటివాళ్లు కుల, మతాలకతీతంగా భారతీయులందరినీ ఏకంచేసి పోరాటాల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. 1931 మార్చ్ 23న నవ్వుతూ వురి కంభంఎక్కిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులయొక్క స్ఫూర్తితో తండోపతండాలుగా యువకులు స్వతంత్ర పోరాటంలో పాల్గొనడంవల్లే స్వతంత్రం సిద్ధించిందని తెలిపారు. నేడు సరిగ్గా సామ్రాజ్యవాదశక్తులు భారతదేశంలో చొరబడి ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నాయని అన్నారు. ప్రజలు మతముమత్తులో , దేవుడు పేరుతో పోరాటంలోకిరాకుండా బిజెపి



ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. నేడు దేశంలో నిరుద్యోగాన్ని పేదరికాన్ని పెంచారు. ప్రజలు తిరుగుబాటు చేయకుండా యువతి యువకులందరినీకూడా డ్రగ్లో ముంచేత్తుతున్నారని ఆరోపించారు. దేశ సంపదనంతా బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని, దేశంలో ఎన్నడూలేనంత నిరుద్యోగాన్ని, పేదరికాన్ని పెంచిపోషించారని ఆరోపించారు. ప్రజలపైన ధరలభారం, అనేక నిర్బంధాలు పెరిగిపోయి ప్రజలు ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు. కాబట్టి భారతదేశం నుండి మతోన్మాదులను తరిమికొట్టాలని లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్షశక్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా విభజనహామీలు అయిన కడప ఉక్కుకోసం, మిగతా హామీల సాధనకోసం విద్యార్థులు, యువత,కార్మిక,కర్షక,రైతులు, ప్రజలు అందరూ పోరాటాలలో భాగస్వామ్యం కావాలని,హామీలు నెరవేర్చని బీజేపీని ఎండగడదామని,కేంద్రంవద్ద రాష్ట్ర హక్కులను తాకట్టు పెడుతున్న వైసీపీ,టీడీపీ,జనసేనలకు బుద్ధిచెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చంద్రారెడ్డి సుబ్బయ్య , విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట సీటు జనసేనకే కేటాయించాలి

## ఎవరికి టికెట్ వచ్చిన కలిసికట్టుగా గెలిపించు ఉంటాం
## -జనసేన సమన్వయ కర్త అతికారి దినేష్







రాజంపేట.మార్చ్.23 (తరణం ప్రతినిధి)రాజంపేట అసెంబ్లీ టికెట్ జనసేన పార్టీకి కేటాయించాలని, నియోజకవర్గంలో పార్టీకి బలమైన కేడర్ ఉందని, అవకాశం ఇస్తే సత్తా చాటుతామని జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ పేర్కొన్నారు. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల ప్రణాళిక పట్ల అతికారి దినేష్ దిశా నిర్దేశం చేశారు. శనివారం మన్నూరు లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసైనికుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దని సూచించారు. వైసిపి నిరంకుశ పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించడానికే తమ అధినేత పవన్ కళ్యాణ్ పొత్తులు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అధికారం, పదవుల కన్నా రాష్ట్ర భవిష్యత్తే పవన్ కళ్యాణ్ ఆకాంక్ష అని, అభిమానులు ఈ విషయం అర్థం చేసుకోవాలని కోరారు. రాజంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు తాము నిర్వహించిన సేవా కార్యక్రమాలు, ప్రజలలో తమకున్న ఆదరణను గమనించి నియోజకవర్గ అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించి తనను అభ్యర్థిగా ప్రకటిస్తే రాజంపేట నియోజకవర్గం లో జనసేన జెండా ఎగురవేసి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా రాజకీయ సమీకరణలలో తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు ఏ పార్టీకి టికెట్ లభించినా తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అడుగులు వేయాలని సూచించారు. జనసేనాని ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, ఆయన అడుగుజాడల్లో నడిచి ఉమ్మడి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవడమే మన ముందున్న లక్ష్యమని, ఇందుకోసం ప్రతి జన సైనికుడు పోరాడాలని సూచించారు. కూటమి గెలుపే అంతిమ లక్ష్యంగా మూడు పార్టీల కార్యకర్తలను, అభిమానులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ వరలక్ష్మి నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు గుగ్గిళ్ళ నాగార్జున కొట్టే శ్రీహరి ఓబులేషు, జయరామయ్య, శ్రీరాములు, కత్తి సుబ్బరాయుడు, ఇధాయత్, కళ్యాణ్, రాజా, కొండల గారి రవి, మస్తాన్ రాయల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి లోజరిగిన టీడీపీ వర్క్ షాప్ సమావేశం లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



రాజంపేట.మార్చి.23 (తరణం ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం అమరావతి లోని ఏ కన్వెన్షన్ సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ ఎన్నికల వ్యూహం పై అభ్యర్థులు మరియు ఇంచార్జిలకు జరిగిన వర్క్ షాప్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ సింగిరి బాలసుబ్రమణ్యం ఇంకా రాష్ట్రంలో ని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు, పార్లమెంట్ అధ్యక్షులు, అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.లి

24.03_Thur-Tharanam 1-8.qxd 3/23/2024 7:50 PM Page 5



# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం, అన్ని రంగాలలో రణించాలి

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి

## -వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, మార్చి 23 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పీజేఆర్ ఫంక్షన్ హాల్ లో నాయకులు విద్య కల్పన, ఏకాంత్ గౌడ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని, అన్ని వర్గాల అభివృది కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని, మహిళ సాధికారిత కోసం మహిళ పొదుపు సంఘాలకు నిధులు విడుదల చేయడం ప్రభుత్వ పనితీరుకి నిదర్శనం అని ఆయన కొనియాడారు.మహిళ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పని చేస్తుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కూన సత్యం, భాషిపాక నాగమణి యాదగిరి, ఉప్పల విద్య కల్పనా, ఏకాంత గౌడ్, ముకయ్య, వెంకటస్వామి సాగర్, ఆల్వాల భాస్కర్, లక్ష్మి, మారుమాముల మల్లేష్, మంజు యాదగిరి, దుర్గ రావు, నాగుల మల్లేష్, పరుశురాం, పద్మ, భూషయ్య,



ఆల్వాల రమేష్, డీజే రాజు, సంధ్య రాణి, దయాకర్ రెడ్డి, శృతి, జితేందర్, అశోక్, రాజు, విమల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కిందికుంట పార్క్ లో వాకార్స్ తో కలిసి వాకింగ్ చేసి వారి సమస్యలను తెలుసుకున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు

శేరిలింగంపల్లి, మార్చి 23 (తరణం ప్రతినిధి):హైదర్ నగర్ డివిజన్ లో గల కింది పార్కులో వాకేర్స్ తో కలిసి వాకింగ్ చేసి వారి సమస్యలను తెలుసుకున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ.. కిందికుంట పార్క్ లో వాకార్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకోని, వారి విజ్ఞప్తి మేరకు శనివారం వాకార్స్ తో కలిసి వాకింగ్ చేసి పార్క్ లోని సమస్యలను స్వయంగా వాకర్స్ను అడిగి తెలుసుకోవడం జరిగిందని, పార్క్ లోకి వాకింగ్కు వచ్చేవారికి ఇబ్బందులు తలేత్తకుండా వాకింగ్ ట్రాక్ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదే విధంగా సందర్శకుల కోసం పార్క్ గోడలపై వినూత్నమైన చిత్రాల వేయించి, పార్క్ చుట్టుపక్కల మొక్కలు, పుట్‌పాత్‌లపై బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి తమవంతు బాధ్యతగా స్థానికులందరూ పార్కులను సంరక్షించు కోవాలని అన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అదేవిధంగా డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి



చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ కార్పొరేటర్...ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, మార్చి 23 (తరణం ప్రతినిధి):మియపూర్ లోని సర్వే నెంబర్ 44, ప్రభుత్వ భూమి మియాపూర్ లో రెండు ఎకరాలు కబ్జా, ఇదే ప్రభుత్వ భూమిలో భారీ ఇంటి నిర్మాణం, ఇంటి నిర్మాణానికి ఇదే ప్రభుత్వ భూమినుండి భారీ నిధులతో రోడ్డు నిర్మాణం ఇన్ని ఉల్లంఘనలపై తహసీల్దార్, జోనల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని ప్రశ్నించిన జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మియాపూర్ సర్వే నెంబర్ 44 ప్రభుత్వ భూమిలో భారీ ఎత్తున ఇల్లు నిర్మించిన మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తన అధికారాన్ని దుర్వినియోగం చేసి జీహెచ్ఎంసీ నిధులతో ప్రభుత్వ భూమినుండే రోడ్డును వేయించుకున్నాడు. అంతే కాకుండా ఆ అక్రమ ఇంటి నిర్మాణానికి పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిపై కన్ను పడింది. ఇల్లు కట్టినా, రోడ్డు వేయించుకున్నా నన్ను ఎవరూ ఏం చేయలేకపోయారనే ధైర్యంతో మరో రెండు ఎకరాలు కబ్జా చేసి భారీ ఎత్తున కాంపౌండ్ వాల్స్, రూమ్స్ నిర్మించుకున్న విషయాన్ని చూస్తే ఆశ్చర్యం కలిగిస్తున్నది. తమ ఎమ్మెల్యేకు కూడా ఇందులో భాగం ఉండడంతో విద్యుత్ మీటర్లు కూడా బిగించుకున్నరు. ఆశ్చర్యమైన విషయమేమంటే ఓ అనామకుడు ఫిర్యాదు చేస్తే వెంటనే విద్యుత్ కాట్ చేసిన అధికారులు మీటర్లు తీసుకెళ్లిపోయారు. కానీ ఇంత పెద్ద ప్రజాధనం దుర్వినియోగం, దాదాపు వంద కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా చేసిన విషయం జీహెచ్ఎంసీ తహసీల్దార్ కార్యాలయాలకు



'జనం కోసం' వ్రాతపూర్వక ఫిర్యాదు చేస్తే చర్యలు లేవు. అక్రమ నిర్మాణం, ప్రజాధనం దుర్వినియోగంపై జోనల్ కమీషనర్, ప్రభుత్వ భూమి కబ్జాపై శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంటనే చర్యలు తీసికోవాలని జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్.

# ఎన్నికల కోడ్ను గౌరవిస్తూ పకడ్బందీగా అమలు చేయాలి

## సైబరాబాద్ సిపి..అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, మార్చి 23 (తరణం ప్రతినిధి):సైబరాబాద్పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మార్చి15వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి వెల్లడించారు. ఈ మేరకు 2024 లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని సిపి ఆధ్వర్యంలో రెవెన్యూ, ఎక్సైజ్, జిహెచ్ఎంసి, కమర్షియల్ టాక్స్, ఇతర ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులతో శుక్రవారం ఆయన ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి అంశాలపై కీలకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలు జాతీయస్థాయికి సంబంధించినవి కాబట్టి, తప్పకుండా ప్రభుత్వ యంత్రాంగాలు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికల సజావుగా నిర్వహించేలా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా అక్రమ మద్యం, అక్రమ డబ్బు, గాంజా, ప్రమాదకర మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, విలువైన ఆభరణాలు, అసాంఘిక కార్యకలాపాలు తదితర ఎన్నికలను ప్రభావితం చేసే ప్రతి అంశంపై నిశితంగా దృష్టిని సారించి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రభుత్వ యంత్రాంగ వ్యవస్థలు పనిచేస్తాయని సైబరాబాద్ సిపి ధీమాను వ్యక్తం చేశారు. రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ..పోస్టల్ బ్యాలెట్స్ ఉపయోగించే విధానం, ఉద్యోగులకు ఆయా జిల్లాల పరిధిలో సకాలంలో పోస్టల్ బ్యాలెట్లు అందేలా ప్రత్యేక కార్యాచరణను చేపట్టబోతున్నట్లు వారు తెలిపారు. ఆన్ లైన్ లో పొందుపరిచిన ఓటర్ కార్డ్ ఆధారిత సమాచారంతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు విడుదల చేయడం జరుగుతుందని, పది రోజుల సమయం ఇచ్చి ఉద్యోగులచే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను నమోదు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే వారికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని, ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో విధులను నిర్వర్తించే ప్రభుత్వ



ఉద్యోగులంతా తమ దగ్గరలోని ఎన్నికల ఓటింగ్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి తో పాటు జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోటూరి, మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ జి.వినీత్, బాలనగర్ డిసిపి టి. శ్రీనివాసరావు, మేడ్చల్ డిసిపి నితికా పంత్, శంషాబాద్ డిసిపి కె.నారాయణ, శంషాబాద్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్, రాజేంద్రనగర్ డిసిపి భూపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారి షేక్ ఫయాజుద్దీన్, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

## సైబరాబాద్ సిపి..అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, మార్చి 23 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ..ఎలా పడితే అలా వారిపైన ఇష్టానుసారంగా రంగులు చల్లి ఎంతో అందమైన రంగుల పండుగ(హోలీ) అర్థానికి ఫెడార్థాన్ని తీసుకురావద్దని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి స్పష్టం చేశారు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పలు విషయాలను వెల్లడించారు. హోలీ పండుగను సాకుగా చూపిస్తూ అవసరమైన ప్రదేశాలలో, అవసరంలేని పరిస్థితులలో ఇతరులపై రంగులు చల్లకూడదని, వాహనాల పైన, వ్యక్తులకు అనవసరమైన రంగులను పూయ కూడదని, ప్రజలను నడిచే రోడ్లపై కూడా ఇష్టానుసారంగా రంగులను వెదజల్లడం పబ్లిక్ న్యూసెన్స్ కింద పరిగణించాల్సి వస్తుందని సిపి అవినాష్ మహంతి వెల్లడించారు. రంగులు చల్లుతూ..రంగు బాటిల్లను చేతిలో పట్టుకొని వివిధ వాహనాలపై ర్యాలీగా బయలుదేరి ప్రజలను ఆందోళనకు గురిచేయడం చట్టరీత్యా నేరమని సిపి హెచ్చరించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయని, ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషకరమైన రంగుల పండుగను హర్షాతిరేకాల మధ్య జరుపుకోవాలని సిపి అవినాష్ మహంతి సూచించారు.

# దేశం కోసం త్యాగాల పార్టీ కాంగ్రెస్ రాహుల్ గాంధీ ప్రధాని ధ్యేయంగా పార్లమెంటు ఎన్నికలు, రాష్ట్ర మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క వెల్లడి



ఖానాపూర్ మార్చ్ 23(తరణం బ్యూరో) రాహుల్ గాంధీ ప్రధానమంత్రే ధ్యేయంగా పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలని రాష్ట్ర మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం స్థానిక జేకె ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగింది ఈ కార్యక్రమంలో సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశం కోసం త్యాగం చేసిందని ఏనాడు పదవులను ఆశించలేదని ఇది కుటుంబ పార్టీ కాదని సోనియా పదవులు త్యాగం చేసిందని అన్నారు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చనిపోయి 33 సంవత్సరాలు గడిచిన మూడుసార్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఏనాడు సోనియా గాంధీ పదవి ఆశించలేదని తెలిపారు త్యాగాల పునాదుల నుంచి దేశం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపుదిశగా రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్న ఏకైక లక్ష్యంతో కార్యకర్తలు అంతా పనిచేసే అత్యధిక మెజార్టీతో అదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు బడుగు బలహీన వర్గాల కోసం శ్రమ చేస్తూ నాడు ఉపాధి హామీ 100రోజుల గ్యారంటీ పనులు ఇందిరమ్మ ఇల్లు ఉచిత భూ పంపిణీ కార్యక్రమాలు చేసిందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనేని గుర్తు చేశారు మతాల పేరా కులాల పేరా బిజెపి మోడీ ప్రభుత్వ%శీ% పనిచేస్తుందని విమర్శించారు అక్షింతలు ఇంటింటా పంచి రాముని రాజకీయంలో దించిఓ ట్లు అడిగే బీజేపీ కి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు అక్షతలు మీకు ప్రజల ఆశీర్వాదాలతోనే కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు అన్నారు దేశంలో కాంగ్రెస్ గెలుస్తుందని సీతక్క ధీమా వ్యక్తం చేశారు పగలు రాత్రి అనకుండా కష్టించి పని చేస్తేనే గెలుస్తామని తెలిపారు ఈ నియోజకవర్గంలో 50 వేల మెజార్టీతో పార్లమెంట్ ఎన్నికలు ఓట్లు అడగాలని కోరారు స్థానిక ఎమ్మెల్యే బోజ్జపటేల్ నాయకత్వంలో వర్గా, భేదాలు లేకుండా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు కుచాడ శ్రీహరి రావు బోత్ ఇంచార్జ్ ఆడ గణేష్ రాష్ట్ర కార్యదర్శి సత్తు మల్లేష్ జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గా భవాని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి కిషోర్ నాయక్ రైతు సంఘం నాయకులు రమేష్ ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ధోనికని దయానంద్ కార్యదర్శి షబ్బీర్ పాష పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ జంగిల్ శంకర్ ,మాజీధ్, తోట సత్యం సత్తన్న లింగం ఇసాక్ మాజీ జిల్లా పరిషత్ కోపం సభ్యులు జెకె ఫంక్షన్ హాల్ అధినేత యూసుఫ్ ఖాన్ ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురాసత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్ పార్లమెంట్ ఆశావాహులు ఆత్రం సుగుణక్క అత్రం భాస్కర్ కడెం మండల పరిషత్ అధ్యక్షులు అలెగ్జాండర్ నియోజకవర్గం లోని ఆయా మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు పరువులు కార్యకర్తలు మాట్లాడుతూ పార్టీలో మొదటి నుంచి కష్టపడుతున్న వారిని గుర్తించాలని కోరారు పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ గెలిపిదేయంగా పనిచేస్తామని పలువురు ప్రసంగాల్లో అన్నారు

# పసుపుల బ్రిడ్జిని పరిశీలించిన మంత్రి సీతక్క




ఖానాపూర్ ( పెంబి) మార్చ్ 23(తరణం బ్యూరో) గజక గత వర్షాలు వరదల్లో కొట్టుకుపోయిన పసుపుల అభ్యర్థి పనులను జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఎమ్మెల్యే భోజ్జు పటేల్ శనివారం పరిశీలించారుపెంబి మండల కేంద్రం పసుపుల గ్రామంలో పోయిన వర్షాకాలం వరదలకు కొట్టుకుపోయిన పసుపుల బిర్జును పరిశీలించిన పంచాయతీ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రిసీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు నాణ్యత లోపం వల్లే బ్రిడ్జి కూలిపోయిందని వెంటనే నాణ్యతతో కూడిన పనులను చేయాలని ఇష్ట రాజ్యాంగ నాణ్యతలేని పనులు సహించేది లేదన్నారు మళ్లీ పనులను ప్రారంభించాలని అదేశించారు కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్ గారు, కౌన్సిలర్స్ నాయకులు కుర్మా శ్రీనివాస్ పరిమి సురేష్ షబ్బీర్ పాషా తదితరులు పాల్గొన్నారు

ఖానాపూర్ నియోజకవర్గ సమావేశంలో పాల్గొనడానికి విచ్చేస్తున్న సందర్భంగా బ్రిడ్జి పనులను పరిశీలించారు

# భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం

## ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి..వనం సుధాకర్



శేరిలింగంపల్లి, మార్చి 23 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏఐఎఫ్ డివై ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి కార్యక్రమం ఎంఏ నగర్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంసిపిఐ(యు) చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ మాట్లాడుతూ..నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి దేశ స్వాతంత్రం కోసం సమానత్వం కోసం అతిపెన్న వయసులో ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ ల ఆశయ స్ఫూర్తితో నేడు మతోన్మాదం, ఫాసిజం విధానాలతో పాలిస్తున్న బిజెపి పాలననుండి దేశాన్ని రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర ఫలాలను ఆ తర్వాత రూపొందించుకున్న రాజ్యాంగాన్ని నేటి బిజెపి మనువాద పాలన చరిత్ర లేకుండా చేస్తుందని అన్నారు. ప్రస్తుతం దోపిడి పెట్టుబడిదారి ఆర్థిక విధానాలతో దేశ ప్రజల స్థితిగతులను మారుస్తున్నారని అలాగే మతం పేరుతో మనువాద పాలన కు ప్రాధాన్యతిస్తూ బిజెపి ప్రభుత్వం ప్రజలను మతం పేరుతో విడదీస్తుందని ఆరోపించారు. నాటి స్వాతంత్ర పోరాట వీరులు యువ కిశోరాలు షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ ల ఆసయస్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఏఐఎఫ్ డి వై గ్రేటర్ హైదరాబాద్ కన్వీనింగ్ కమిటీ సభ్యులు డి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంసిపిఐ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ ఏఐఎఫ్ డి వై గ్రేటర్ హైదరాబాద్ యువతుల కన్వీనర్ ఎండి సుల్తానా తదితరులు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో దశరథ్ నాయక్, తాండ్ర కళావతి, కుంభం సుకన్య, పి భాగ్యమ్మ, కర్ర దానయ్య, జి లావణ్య, దాసరి కీర్తి, జి శివాని, కొడిపాక రాజు, చందర్, ఎమ్ వై కుమార్, డి శిరీష, రాములు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబవుతున్న శ్రీ యోగభోగేశ్వర స్వామి ఆలయం.

## ఈ నెల 29 నుండి శ్రీ శతచండి పారాయణ పూర్వక మహా రుద్రయాగ సహిత నవ చండియాగం.



మదనపల్లి మార్చి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )ఈనెల 29వ తేదీ నుండి మదనపల్లె పట్టణంలోని శ్రీ యోగ భోగేశ్వర స్వామి ఆలయంలో ఏప్రిల్ నెల నాలుగవ తేదీ వరకు శ్రీ శత చండి పారాయణ పూర్వక మహా రుద్రయాగ సహిత నవ చండీయాగం మరియు శ్రీ లలితాంబ సమేత శ్రీ యోగ భోగేశ్వర స్వామి ఆలయ చతుర్వింసంతి ద్వి పుష్కర సంప్రోక్షణ మహాకుంభాభి షేకము ఏడు రోజులపాటు 40 మంది వేద ఋత్వికలచే జరుపనున్నట్లు ఆలయ అర్చకులు తుళా విశ్వేశ్వర ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ముఖ్యంగా ఏప్రిల్ నాలుగో తేదీన గురువారం ఉదయం 6 గంటల నుండి నవ చండీయాగం, మహా పూర్ణాహుతి, అనంతరం ఉదయం 10:30 గంటల నుండి 12 గంటల వరకు మిధున లగ్న పుష్కరాంశంలో స్వామివార్ల విమాన గోపురంనకు మహా కుంభాభిషేకము జరుగునని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తి భావముగల దంపతులు పాల్గొనాలని, పాల్గొనే దంపతులు ముందుగా ఆలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పట్టణంలోని భక్తులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.

# పార్టీ కార్యకర్తలని కడుపులో పెట్టి చూసుకుంటా , వెన్నుపోటుదార్లకు తావు లేదు,ఖానాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి



ఖానాపూర్ మార్చ్ 23(తరణం బ్యూరో) 33 సంవత్సరాల చరిత్రను తిరగరాశి తన గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటానని పార్టీ వెన్నుపోటు పొడిచిన నాయకులు కార్యకర్తలు ఇప్పటికీ తన కనుసన్నల్లో ఉన్నారని ఎమ్మెల్యే బొజ్జో పటేల్ హెచ్చరించారు రానున్న పార్లమెంటు గెలుపే లక్ష్యంగా అదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తల కృషి చేయాలని కోరారు శనివారము ఖానాపూర్ నియోజకవర్గ సమావేశం జరిగింది ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కలుస్తున్న కార్యకర్తలు నాయకుల పట్ల ఇప్పుడున్న పార్టీ నాయకులు కార్యకర్తలు కుంగిపోరాదని ఎవరు ఏ స్థాయిలో ఉన్నారో ఏ స్థాయిలో పని చేస్తారో తనంత చూసుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు గెలుపు లక్ష్యంగా అదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో ఏకైక ఎమ్మెల్యేగా గెలిచిన తనకు అండగా ఓట్లు గడించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్చార్జి మంత్రి సీతక్కల ఆదేశాల మేరకు పార్టీలోకి కొత్త వారిని తీసుకుంటున్నామని దీనివల్ల సీనియర్ కార్యకర్తలు మదనపడరాదని తెలిపారు పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు ఇంటిలో ఉన్న వాళ్లను గుర్తించే సామర్థ్యం తనకు ఉందని 24 గంటలు పార్టీకి పనిచేస్తునట్లు యాక్షన్ చేస్తున్న వారిని కూడా గుర్తిస్తానని ఇలాంటి దీనిపై ఎలాంటి బేధాభిప్రాయాలను ఇప్పటికి పార్టీలో పని చేస్తున్న సీనియర్లు ఊహించవద్దని అన్నారు పనిచేసిన వారిని భుజాలపై ఎత్తుకొని పదవులు ఇచ్చే బాధ్యత నాతోపాటు ఇన్చార్జి మంత్రి సీతక్క భాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటివరకు రాష్ట్రస్థాయిలో ఇచ్చిన కార్పొరేషన్ పదవుల్లో ఒక్కటి కూడా దక్కలేదని వివిధ నాయకులు ప్రసంగాల్లో విన్నవించిన దాన్ని తాను ఏకీభవిస్తున్నానని భవిష్యత్తులో దీన్ని దృష్టిలో ఉంచుకొని మా నియోజకవర్గానికి మా ఉమ్మడి జిల్లాకు పదవుల్లో న్యాయం చేయాలని మంత్ర సీతక్కను వేదిక సాక్షిగా బొజ్జి పటేల్ కోరారు కార్యకర్తల ఉత్సాహం కార్యకర్తల కష్టం నన్ను గెలిపించిందని అదే ఉత్సాహం అదే కష్టం ఈ ఎన్నికల్లో చేస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎంపీపీలుగా మీరే గెలవచ్చుని ధ్యేయంగా పని చేయాలని తెలిపారు పేద స్థాయి నుంచి వచ్చిన తనకు కష్టాలు తెలుసని తనపై వివిధ రకాలుగా ఆరోపణలు అక్షే పనులు చేస్తున్న వాటిని గుర్తించి రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నీతివంతమైన పాలన అందించడానికి కృషి చేస్తానన్నారు కార్యకర్తలు పని చేయాలి తప్ప కమిషన్ల కోసం కక్కుర్తి పడితే సహించేది లేదని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమావేశం సాక్షిగా హెచ్చరించారు పనిచేసిన వారు తప్పకుండా పైకి వస్తారని దానికి ఉదాహరణగా నన్నే తీసుకోవాలని కోరారు ప్రతి కార్యకర్త బలోపేతానికి తమ అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు 25 వేల మెజార్టీతో పార్లమెంటులో ఓట్లు వేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం జన్నారం పెంబిఇంద్రవెల్లి ఉట్నూర్ సిర్పూర్ దస్తుర బాద్ మండల కార్యకర్తలు నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

# చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపిద్దాం

## -రవికుమార్ యాదవ్
## -గంగాధర్ రెడ్డి





శేరిలింగంపల్లి, మార్చి 23 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో గల క్రిస్టల్ గార్డెన్స్ లో నిర్వహించిన నియోజకవర్గ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ లతో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..బిజెపి కార్యకర్తలు 30 సంవత్సరాలుగా అధికారం ఉన్నా లేకున్నా పోరాటం చేస్తున్నారు. వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కే సమయం ఆసన్నం అయింది.45 రోజులు కార్యకర్తలు కష్టపడి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగిరెద్దామని పిలుపునిచ్చారు. అనంతరం గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ..చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపిద్దాం అన్ని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోనీ ప్రతి పోలింగ్ బూత్, కమిటీ, శక్తి కేంద్రాలను మరింత పటిష్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలోని శక్తి కేంద్ర ఇన్చార్జులు, సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించి, బూతు స్థాయిని మరింత బలోపేతం చేసే దిశగా కార్యచరణ చేపట్టాలని అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్, అసెంబ్లీ ప్రభారీ గిరిమోని శ్రీనివాస్, కన్వీనర్ రాఘవేందర్ రావు, కో కన్వీనర్ మనిభూషన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్, నరేందర్ రెడ్డి, సురభి రవీందర్ రావు, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కసి రెడ్డి భాస్కర్ రెడ్డి, ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు హనుమంత్ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వసంత్ కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి, చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, మాదాపూర్ బీజేపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, బూత్ కమిటీ ఇంచార్జిలు, వివిధ మోర్చా నాయకులు, మహిళా, కిసాన్, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, మహిళా, ఎస్టి, మహిళాల మోర్చా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క సమక్షంలో వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్లో చేరిక





ఖానాపూర్ మార్చ్ 23(తరణం బ్యూరో) ఖానాపూర్ నియోజకవర్గం లోని పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఎమ్మెల్యే బొజ్జపటేల్ జిల్లా అధ్యక్షులు కూచాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు శనివారం ఖానాపూర్ లోని స్థానిక జెకె ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో భాగంగా పార్టీలోకి పలువురిని స్థానిక నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ధోనికేని దయానంద్ మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం ఆధ్వర్యంలో చేరారు బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నాయకులు రాష్ట్ర మహేంద్ర సంఘం మేదరి వర్కింగ్ ప్రెసిడెంట్ మధుర సత్యనారాయణ ఖానాపూర్ మాజీ సర్పంచ్ నేరెళ్ల సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గౌరె గంగాధర్ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పిస్పాటి వెంకటప్పయ్య మాజీ పట్టణ అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ మైలరపు గంగాధర్ అంకారి రవీందర్ ములుగురి, గుడిమందుల శ్రీహరి లు పిట్టలరాజు కడెం మండలం సారంగాపూర్ మాజీ సర్పంచ్ రాజారెడ్డి ఉపసర్పంచ్ దస్తురాబాద్ మాజీ సర్పంచ్ రాజేశం అరకుల రాజమల్లు దేవుని గుడా వెంకటేష్ తో పాటు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు పార్లమెంట్ గెలుపే ముఖ్యంగా పనిచేయాలని మంత్రి సీతక్క తో పాటు ఎమ్మెల్యే బజ్జు జిల్లా అధ్యక్షులు కోరారు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు

# రోడ్ల విస్తరణలో అధికారులకు పక్షపాతమేళా..?

**-ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న రోడ్ విస్తరణలో మర్మమేమిటి**
**-ఇన్ని రోజులు చేయని విస్తరణ ఎన్నికల ముందు చేయడమేమిటి.**
**-అడ్డంగా ఉన్న రాంపులను వదిలేసి పచ్చని చెట్లను తొలగించడం ఏంటి..?**
**-రాష్ట్ర అధినేత పర్యటనలో ప్రతి చోట చెట్లు నరకడం అలవాటుగా మారింది.**
**-ఆ అలవాటును సచివాలయ సిబ్బంది, అధికారులు పాటిస్తున్నారా..**





కడప మార్చి 23 (తరణం బ్యూరో)కడప నగరంలోని తిలక్ నగర్ లో సమస్యలు కొన్ని దశాబ్దాలుగా తిష్ట వేసిన విషయం అందరికీ తెలిసిందే..! ఎన్నిసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు సమస్య లాగానే ఉన్నాయి కానీ పరిష్కరించలేదు. కడపను అమృత సిటీ గా ప్రకటించిన ఆ దారిన ఏ ఒక్క అధికారి కూడా ఆలోచించలేదు. ఎలక్షన్లు వచ్చినాయి అంటే చాలు ఎక్కడలేని అభిమానం ప్రేమ పుట్టుక వస్తాయి. ఓట్ల కోసం రాజకీయ నాయకులు ఎన్ని రకాలుగా కావాలని అన్ని రకాలుగా ఎత్తులు వేస్తూ ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యల గురించి గానీ వారి గురించి గానీ పట్టించుకోవడం లేదు. అధికారులు ప్రజల సమస్యను తీర్చాలి కానీ రాజకీయ నాయకుల ఓట్ల కోసం వత్తాసు పలకకూడదు. అధికారులే వత్తాసు పలుకుతుంటే సామాన్యుల పరిస్థితి ఏంటి? ఎన్నికల కోడ్ వచ్చిన వారం రోజుల తర్వాత రోడ్డు విస్తరణలు ఏంటి. సందులో సడేమియా అన్న కాంట్రాక్టర్లు అర్ర కొర్ర ఫార్మేషన్ చేస్తూ దాని మొఖాన గ్రావెల్ చల్లి సొమ్ము చేసుకుంటున్నారు . అధికారులు ఏమాత్రం మాకు సంబంధం లేదు అని తీరున ప్రవర్తిస్తున్నారు. తిలక్ నగర్లో ప్రధాన రహదారులు గుంతలు పడి మురికి కూపం లోంచి ప్రజలు వస్తూ పోతూ ఉంటే అది అధికారులకు, సచివాలయం సిబ్బంది,కి కనిపించడం లేదా ..! సందులలో రోడ్లకు అడ్డములేని చెట్లను విచక్షణారహితంగా తొలగించి బుల్డోజర్ తో తొక్కించి మేమేదో రోడ్డులు వేసేశామని అనిపించుకోవడానికి అధికార పార్టీ నాయకులు అన్ని విధాల కృషి చేస్తున్నారు. రాంపులు తొలగిస్తే ఓట్లు ఎక్కడ పోతాయో అని నడిరోడ్లోకి ఉన్న రాంపులను వదిలేసి పచ్చని చెట్లను తీసివేయడంలో మర్మమేమిటో అధికారులే చెప్పాలి. ర్యాంపలు తొలగించే విషయంలో అధికారులు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు, అంటే అవి వేసుకునేందుకు ఎంత డబ్బులు ముట్టినాయో వారికే తెలియాలి..? రోడ్డు విస్తరణ చేయాలి అనుకుంటే నడిరోడ్డున ర్యాంపులు తొలగించకుండా ఎలా సాధ్యమవుతుంది. ఎలక్షన్ కోడ్ వచ్చి వారం రోజులు అవుతున్న వారికి గ్రావెల్ పర్మిషన్ ఎవరిచ్చారు, ఆ గ్రావెల్ ఎక్కడి నుంచి తెస్తున్నారు అన్నది 1000 డాలర్ ల ప్రశ్న సందులలో ,గొందులలో రోడ్లు ఫార్మేషన్ ఏసుకొని ఓట్లు దండుకోవచ్చు అను విధానంలో పాలక పక్షాలు ఉంటే అవి ఎన్నికల కోడ్ లో అధికారుల అండలేకుండా ఎలా సాధ్యమవుతుంది. ఈ రోడ్డు విస్తరణలు ఎవరి ఎన్నికల లబ్ధి కొరకు అన్నది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. సమాధానం చెప్పవలసిన అధికారులే అధికార దుర్వినియోగం చేస్తూ ఎదురుదాడి చేయడం శోచనీయం. ఈ విషయం పై కలెక్టర్ విచారణ చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముసుగులో జరుగుతున్న అక్రమాలను అన్యాయాలను అవి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

24.03_Thur-Tharanam 1-8.qxd 3/23/2024 7:50 PM Page 7



## డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కామర్స్ ఐదు రోజులు శిక్షణ తరగతులు




(విశాఖపట్నం.మార్చి23, తరణం ప్రతినిధి)స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కామర్స్ అధ్యాపకులకు ఐదు రోజులు శిక్షణ తరగతులు,18 మార్చ్ 2024 నుండి 22 మార్చి 2024 వరకు కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ అమరావతి వారి యొక్క ఆధ్వర్యంలో, జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్లు,ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, మరియు ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ల బృందంతో ఆన్లైన్ మాధ్యమంలో శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందని,ఆఫ్లైన్ మాధ్యమంలో స్థానిక రిసోర్స్ పర్సన్ డాక్టర్ జి.శ్రీనివాసరావు డాక్టర్ జి.ఈరన్న,కిషోర్ శిక్షణ తరగతులు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి డాక్టర్ జి.రాజ్ కుమార్ కో–ఆర్డినేటర్ గా వ్యవహరించారు.ఈ శిక్షణ తరగతులలో విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన కామర్స్ అధ్యాపకులు సుమారు 50 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయ బాబు వీడ్కోలు సభలో మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమంలో అధ్యాపకులలో నూతన అంశాలతో పాటు, అనేక రకాలైన వర్తమాన అంశాలపై అవగాహన పెంపొందించుకుని విద్యార్థులకు అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యను అందించడంలో ఎంతో తోడ్పడుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమానికి కళాశాల వైస్– ప్రిన్సిపల్ డాక్టర్ పి . జయ, ఎన్.ఆర్సి కోఆర్డినేటర్, డాక్టర్ ఎ . యల్. రూపవాణి, అకడమిక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ డి.శ్రావణ్ కుమార్,ఐ. క్యు .ఏ.సీ కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.రవి బాబు పాల్గొన్నారు.

## టిడిపి నిర్వహించిన వర్క్ షాపు కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట.మార్చి.23 (తరణం ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ,భారతీయ జనతా పార్టీ,జనసేన పార్టీలోనీ ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థులు, అసెంబ్లీ అభ్యర్థుల ప్రజాగళం తెలుగుదేశం పార్టీ ఎన్నికల వ్యూహం అభ్యర్థుల వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నట్లు శనివారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా షేక్ జిలాన్ బాషా



కమలాపురం, మార్చి 23(తరణం విలేకరి)కడప జిల్లా మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా కమలాపురానికి చెందిన షేక్ జిలాన్ బాషా ను నియమించి నట్లు వైసిపిజిల్లా అధ్యక్షులు సురేష్ బాబు,ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి లు శనివారం నియామక పత్రాన్ని షేక్ జిలాన్ బాషా కు అందచేశారు.వైసిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్ష పదవిలో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి కి సహకరించిన ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, సురేష్ బాబు లకు జిలాన్ బాష కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఇంటర్ విద్యార్థుల కు ఉచిత సమ్మర్ కోచింగ్

కమలాపురం, మార్చి 23(తరణం విలేకరి)కమలాపురంలోని సి. ఎస్.ఎస్.ఆర్ అండ్ ఎస్.ఆర్.ఆర్.ఎమ్.డిగ్రీ మరియు పీజీ కళాశాల నందు ఉచిత కోచింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులకు ఈ నెల 25 నుంచి శిక్షణా తరగతులు ప్రారంభం అవుతున్నాయని శనివారంకళాశాల ప్రిన్సిపాల్ సి.వి.రాజగోపాల రెడ్డి తెలిపారు. ఏ ప్రాంతం విద్యార్థు లైన ఈ వేసవికాలం వృధా చేయకుండా శిక్షణా తరగతులను ఉపయోగించుకొని, స్పోకెన్ ఇంగ్లీష్, మైక్రోసాఫ్ట్ ఆఫీస్, మ్యాథమెటిక్స్ ఆప్టిట్యూడ్ %డ% లాజికల్ రీజనింగ్ మరియు అడోబ్ ఫోటోషాప్ లలో నైపుణ్యం సంపాదించుకోవచ్చని, అలాగే కోచింగ్ అనంతరం ఉచితంగా సర్టిఫికెట్ పొందవచ్చని తెలిపారు..విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే సౌలభ్యాన్ని సి.ఎస్ ఎస్.ఆర్.ఎడ్యుకేషనల్ సొసైటీ ఈ కోచింగ్ నిర్వహిస్తోందని తెలియజేశారుముఖ్యంగా ప్రొద్దుటూరు,ఎర్రగుంట్ల ప్రాంత విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు కళాశాలకు నేరుగా వచ్చి కానీ, 8374835712 లేదా 9959517806 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి ఈ నెల 25 వ తేదీ లోపు రిజిస్టర్ చేసుకోవచ్చునని తెలియజేశారు.

# రాబోయే ఎన్నికల్లో మా నాన్నను గెలిపించండి..

### వైకాపా అభ్యర్థి మేరిగా మురళీధర్ కుమారులు హేమంత్ చక్రవర్తి, రేవంత్ చక్రవర్తి..

నెల్లూరు మార్చి 23(తరణం బ్యూరో )రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా.. మేరీగ మురళీధర్ ను గూడూరు ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని వైకాపా అభ్యర్థి కుమారులు రేవంత్ చక్రవర్తి,హేమంత్ కళ్యాణ్ కోరారు.గూడూరు పట్టణంలోని ఒకటవ,రెండో వార్డుల్లో వైకాపా అద్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలిశారు.గూడూరు పట్టణంలోని ఒకటవ మరియు రెండో వార్డులో గూడూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీ ధర్ గెలుపుకు వారి కుమారులు రేవంత్ చక్రవర్తి, హేమంత్ కళ్యాణ్ నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి వెళ్ళి వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. అనంతరం రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ.. గూడూరు అభ్యర్థిగా మా తండ్రి మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని, ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.సీఎం జగన్మోహన్ రెడ్డి కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని, వచ్చే



ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు ,గురవయ్య,సతీష్ రెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు, గోవర్ధన్, సునీల్ రెడ్డి, మురళి, అశోక్,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణ దినోత్సవము

### -నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు రాలీ

### -డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి

పెండ్లిమర్రి మార్చి 23(తరణం విలేకరి) నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు క్షయ వ్యాధి నివారణ మాసోత్సవము సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు రాలీ నిర్వహించామని డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచం క్షయ దినోత్సవము ప్రతి సంవత్సరం మార్చి 24 తేదీన జరుపుకుంటారని ఈ సందర్భంగా రాలీ నిర్వహించామని అన్నారు . డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి మైక్రో బాక్టీరియా ట్యూబర్ కులోసిస్ అనే సూక్ష క్రిమి ద్వారా వస్తుందని అన్నారు . ఇది ముఖ్యంగా ఊపిరి తిత్తులకు , శరీరం లోని గోర్లు వెంట్రుకలు తప్ప ఏ బాగానికైనా వస్తుందని అన్నారు . ఆరు నెలలు మందులు సక్రమముగా వాడితే నయం అవుతుందని అన్నారు. వ్యాధి వచ్చిన వారు దగ్గి నప్పుడు తుమ్మినప్పుడు నోటికి బట్ట పెట్టుకొని దగ్గవలెనని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయరాదని అన్నారు. ఆరు నెలలు సక్రమముగా మందులు వాడి,, మంచి పౌష్టి




కహారం తీసుకొంటే సులభంగా నయమౌతుందని తెలిపారు. గవర్నమెంట్ వారు క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల 500 రూపాయలు వారి అకౌంట్ నందు జమ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రాజశేఖర్, ఎమ్ పి హెచ్ ఇ ఓ రామ ప్రతాప్, ఎంపీహెస్ రవీంద్రనాథ్, వెంకటసుబ్బమ్మ స్టాఫ్ నర్స్ సౌజన్య, సి హెచ్ ఓ తౌఫిక్, మౌనిక, సరోజినీ, ఎల్ టీ రేష్మా ఏ ఎన్ మ్, స్వరూప, సుహానిని, వసంత ఆశాలు హరిత, రాజేశ్వరి, అటెండర్ షకీరా పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు దొడ్డి రమణను మర్యాద పూర్వకంగా కలిసిన ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్

(గాజువాక.మార్చి23,తరణం ప్రతినిధి) జీవీఎంసీ గాజువాక ఇటీవలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని 76 ఇంచార్జ్, శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దొడ్డి రమణ ను ఆయన స్వగృహంలో కలిసి రానున్న ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తమకు మీ యొక్క మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. 2019 ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన తిప్పల నాగిరెడ్డి గెలుపుకు మీరు ఎంతో కృషి చేశారని 2024 ఈ ఎన్నికల్లో నాకు మీ మద్దతు తెలపాలని ఆయన కోరారు. దొడ్డి రమణ మాట్లాడుతూ నియోజక వర్గంలో వైయస్సార్ పార్టీ గెలుపు కోసం తమ వంతు పూర్తి మద్దతు ఉంటుందని. 2019 ఎలక్షన్లలో కూడా నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందించానని అలానే రేపు జరగబోయే ఎలక్షన్లలో కూడా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వైయస్సార్ పార్టీకే ఉంటుందని అన్నారు. జరగబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కార్యకర్తలను అభిమానులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరీ సేవా సంఘం చైర్మన్ బొడ్డేటి ప్రసాద్, విల్లూరి పైడారావు, గాజువాక వర్తక సంఘ నాయకులు76 వైఎస్ఆర్సిపి నాయకులు, ఓ కొండయ్య, తాటికొండ జగదీష్, పరం కోసం ప్రమీల నరసింహమూర్తి,



అనపర్తి రమణ, గొంప రమేష్, రామ జ్యోతి,మంత్రి మంజుల, ఆర్. రేవతి, రావాడ భవాని, పత్రి దేవి,విజయశ్రీ, ఎస్కే ఆశ, పప్పల ఆదిలక్ష్మి, పప్పల పుష్ప, గురుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి, శరత్,సత్య ప్రసాద్, కాకినాడ పెంటారావు, ఎన్ శ్రీనివాసరావు, శరత్ కుమార్, సుధాకర్ నాయుడు, అప్పలనారాయణ, గురుమూర్తి, మిట్టాని అప్పల రెడ్డి మరియు వాంబే కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నెంబర్లు,వైఎస్ఆర్సిపి నాయకులు ఆయన స్వగృహం నందు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలు

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, మార్చి 23 (తరణం బ్యూరో ): కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024 ఎన్నికల ప్రకటన దృష్ట్యా.. సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు మరియు ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి, 144 సెక్షన్ ను ఆమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మరియు ప్రశాంతతకు భంగం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను ముందస్తుగా నిరోధించడానికి సహేతుకమైన ఆంక్షలను అమలు చేయడం అత్యవసరం అయిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను నిష్పక్షపాతంగా చేపట్టడం జరుగుతోందన్నారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973లోని సెక్షన్ 144 కింద ఈ క్రింది ఆదేశాలను సూచిస్తూ ఉత్తర్వును జారీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశమవ్వడం.. క్రింద పేర్కొన్న అంశాలకు వర్తించదు.1. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారిక విధుల్లో నిమగ్నమైన ఎన్నికల అధికారులకు. 2. ప్రభుత్వ అధికారులు వారి సంబంధిత శాఖలచే అధికారిక విధులను నిర్వర్తించే..ఎసెన్సియల్ సిబ్బందికి. 3. వైద్య నిపుణులు, చట్టాన్ని అమలు చేసే అధికారులు మరియు అగ్నిమాపక సిబ్బందితో సహా అత్యవసర మరియు అవసరమైన సేవలలో పాల్గొనే సిబ్బందికి. 4. సంబంధిత నిబంధనలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించబడే వారికి. 5. సాంస్కృతిక మరియు మతపరమైన సమావేశాలకు.6. వ్యవసాయ కార్యకలాపాలు మరియు సంబంధిత కార్యకలాపాలకు. 7. మోడల్ ప్రవర్తనా నియమావళికి లోబడి అన్ని రాజకీయ పార్టీల



ప్రతినిధులు ఇంటింటి పర్యటనలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొనాల్సి ఉంటుంది. 8. పరీక్షలు మరియు ఇతర అవసరమైన కార్యకలాపాలను నిర్వహించే విద్యా సంస్థలు.9. పార్కులు, మైదానాలు మరియు వినోద కేంద్రాలు పేర్కొన్న మార్గదర్శకాలు మరియు నిబంధనలకు లోబడి పనిచేస్తాయి.10. ముందస్తు అనుమతితో ఎన్నికల ప్రచార ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్చే అధికారం పొందినవి మినహా, సమావేశాలు, ర్యాలీలు లేదా బహిరంగ సభల కోసం లౌడ్స్పీకర్లు లేదా సౌండ్ యాంప్లిఫికేషన్ సిస్టమ్లను ఉపయోగించడం జిల్లాలో ఖచ్చితంగా నిషేధించబడింది.11. ఏదైనా బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు లేదా ర్యాలీలకు సంబంధిత అధికారి నుండి ముందస్తు అనుమతి పొందలసి ఉంటుంది. అలాగే ఎన్నికల సంఘం జారీ చేసిన అన్ని రకాల నిబంధనలు మరియు మార్గదర్శకాలకు నిర్వాహకులు తప్పనిసరిగా కట్టుబడి ఉండాలి. 13. ఎన్నికలకు సంబందించిన ఎలాంటి ప్రచారాలైనా.. రాత్రి 10.00 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 6.00 గంటల లోపు మధ్య ఓట్ల కాన్వాసింగ్లో పాల్గొనకూడదు. 14. జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో పటాకులు పేల్చడం ఖచ్చితంగా నిషేధించబడింది. 15. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని లైసెన్సు కలిగిన తుపాకీలు చట్ట ప్రకారం సమర్థ అధికారం ద్వారా అనుమతించబడినవి మినహా సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా అధీకృత డీలర్ వద్ద జమ చేయబడతాయి. ఈ ఆర్డర్ 16.03.2024 నుండి అమలులోకి వస్తుంది. అలాగే 06.06.2024 వరకు (లేదా అంతకుమునుపు ఎన్నికల ఎన్నికల ప్రక్రియ పూర్తయితే ఆ తేదీ వరకు) అమలులో ఉంటుంది.అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు నోటీసును అందించడానికి సమయం అనుమతించబడదు కాబట్టి నోటీసు జారీ చేయబడింది, ఈ ఉత్తర్వు ఎక్స్–పార్టీగా ఆమోదించబడింది. ఈ ఉత్తర్వును ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా.. %భ్రజ% సెక్షన్ 188 నిబంధనల ప్రకారం శిక్షార్హులు. ఈ 144 సెక్షన్ ఉత్తర్వులను జిల్లా, డివిజనల్ మరియు మండల స్థాయి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయాలు, అలాగే ఇతర బహిరంగ ప్రదేశాలు, పోలీసు స్టేషన్ల నోటీసు బోర్డులపై ప్రదర్శించబడుతుంది.

# ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలి

### శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్- స్వర్ణ ప్రసాద్






కడప, మార్చి, 23 :( తరణం ప్రతినిధి)ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు శనివారం స్థానిక శారదా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీకల్ సైన్సెస్ ( స్పిరిట్స్), రిమ్స్ రోడ్, కడప నందు "శాశ్విత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై డైరెక్టర్ సెక్రెటరీ కమ్ కరెస్పాండెంట్,ప్రిన్సిపాల్, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ లెక్చరర్స్, స్టాఫ్ మరియు స్టూడెంట్స్ తో అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని, ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందిస్తారని అన్నారు."పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల (పార్టీస్ ) మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడమైనదన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడినదన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా (పబ్లిక్ యూటీలిటీ సర్వీసెస్ ) రంగాలకు సంబంధించిన సేవలలో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబంధించి త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చున్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మనెంట్ లోక్ అదాలత్ యొక్క నినాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాలపై వచ్చే ఫిర్యాదులకు.. సంబందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి ? జాతీయ లోక్ అదాలత్ కు పర్మినెంట్ లోక్ అదాలత్ కు గలా వ్యత్యాసం తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ ఆధాలత్ లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అయితే లోక్ ఆధాలతో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్ లో పరిష్కరించు కోవచ్చున్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698 లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియజేశారు.పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం కాదగిన ప్రజా ప్రయోజిత సేవల వివరాలు1. రవాణా సేవలు: రోడ్డు, రైల్వే నీటి మరియు విమాన సేవలకు సంబంధించి ప్రయాణీకులు తరలింపు, సరుకుల రవాణా సేవలు2. పోస్టల్, టెలిగ్రామ్ మరియు టెలిఫోన్ సేవలు. 3. పవరు, విద్యుత్ (ఎలక్ట్రిసిటీ) మరియు నీటి సరఫరా సేవలు.4. మునిసిపాలిటి, గ్రామ పంచాయతీల సేవలకు సంబంధించి మురుగునీటి కాల్వల నిర్వహణ, ప్రజా సౌకర్యముల ఏర్పాటు లాంటి సేవలు.5. ప్రజా ఆరోగ్యం మరియు వైద్య చికిత్సా కేంద్రములకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ సేవలు. 6. భీమా రంగానికి సంబంధించి జీవిత భీమా మరియు సాధారణ భీమాలు ప్రభుత్వ మరియు ప్రవేట్ రంగాలలో జీవిత భీమా, వాహన భీమా, పంటల భీమా, గృహ భీమా మొదలుగు సేవలు7. బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు.8. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు.9. విద్య, విద్యాసంస్థలకు సంబంధించి ప్రభుత్వ మరియు ప్రవేట్ విద్యా సంస్థల సేవలు.10. స్థిరాస్తి వ్యాపారము (రియల్ ఎస్టేట్): ప్లాట్స్, గృహ నిర్మాణ సేవలు.ఈ కార్యక్రమంలో శారదా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీకల్ సైన్సెస్ (స్పిరిట్స్ ), కడప డైరెక్టర్, ఎం. సి. రవీంద్ర, ప్రిన్సిపాల్ జ్యోతి, ఎం. బి.ఏ. డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎస్ ఎండి మునీర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ లెక్చరర్స్, స్టాఫ్ మరియు స్టూడెంట్స్, పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్ ఎం. వి. సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలతో సమావేశం

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్






కడప, మార్చి 23 (తరణం ప్రతినిధి ) కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న న్యాయ సేవా సదన్ కడప నందు "లీగల్ ఎయిడ్ క్లినిక్స్ పురోగతిని సమీక్షించడానికి ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధివిధానాలు, పారా లీగల్ వాలంటరీల విధివిధానాలు, పానెల్ న్యాయవాదుల విధివిధానాలు, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం గురించి వివరించారు. నల్సా పథకములు మొదలగు వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి హరిబాబు, ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి

### -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
### -అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా|| కె.ఎస్. జవహర్ రెడ్డి






కడప, మార్చి 23 (తరుణం బ్యూరో) : వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సరించామని, తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి.. ఎన్ఆర్ఈజిఎస్ - కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, వేసవిలో తాగునీటి అవసరాల సన్నద్ధత మొదలైన అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా|| కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు, జేసీ గణేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల లేబర్ కాంపోనెంట్ పెంపుతో పాటు, కూలీలకు కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. ఏప్రిల్ మాసం నాటికి అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వాసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రత్యేకించి కడప పట్టణ నీటి అవసరాలను తీర్చే పెన్నానదిలో సరిపడా నీరు లేకపోవడంతో.. మైలవరం కుడి కాలువ నుండి ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట ద్వారా నీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. దీంతో పట్టణ తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో కొంతమేర సాగునీటి అవసరాలు కూడా తీరుతాయని తెలిపారు.

# విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలి.

### ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కె. జె.రెడ్డి.

కర్నూలు మార్చి 23 (తరణం ప్రతినిధి) కర్నూల్ లో ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ శనివారం అన్యువల్ డే సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కె. జె. రెడ్డి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు తమ ఎంచుకున్న రంగాలలో రాణించాలని వారికి తల్లిదండ్రులు కూడా కొంత సమయం, సహకారం అందించాలని కోరారు. తమ విద్యాసంస్థలో చదువుతోపాటు అన్ని రంగాల్లో ఎదిగేందుకు ఆల్ రౌండర్ డెవలప్మెంట్ సిస్టం ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కర్నూల్ లో విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా పలు అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో అత్యాధునిక విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలోనే మంచి విద్యను అందించే విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పాటలు తదితర కార్యక్రమాలతో కార్యక్రమం అత్యద్భుతంగా అత్యుత్తమ ప్రమాణాలతో నిర్వహించారు.




ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అర్.ఎస్.రెడ్డి, ప్రిన్సిపాల్ జస్మిత్ కౌర్ షేఖాన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు చుట్టుపక్కల ప్రాంతాల వారు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# టీడీపీ కార్యకర్తకు నివాళి ఘటించిన పుత్తా చైతన్యరెడ్డి



కమలాపురం, మార్చి 23(తరణం విలేకరి)కడప నగరం 17వ డివిజన్ లో నివసిస్తున్న టీడీపీ కార్యకర్త శివకృష్ణ ఆకస్మికంగా మరణించడంతో టీడీపీ నేత పుత్తా చైతన్యరెడ్డి వారి ఇంటికివెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి వారి కుటుంబాన్నిపరామర్శించారు. ఆయన వెంట నియోజక వర్గ టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# తులసిరెడ్డితో వివేకా కుమార్తె, అల్లుడు భేటి



వేంపల్లె మార్చి 23 (తరణం విలేఖరి)వేంపల్లెలో ఉన్న పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డిని మాజీ మంత్రి స్వర్గీయ వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ డాక్టర్ సునీతమ్మ, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డిలు భేటీ అయ్యారు. శనివారం కడప నుండి పులివెందులకు వెళ్లుతూ వేంపల్లెలో ఉన్న పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి ఇంటికి వెళ్లి తులసిరెడ్డి దంపతులను మర్యాద పూర్వకంగా వివేకానంద రెడ్డి కుమార్తె సునీతమ్మ, నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డిలు కలిశారు. ఇంటికి వచ్చిన డాక్టర్ సునీతమ్మ, రాజశేఖర్ రెడ్డిలను తులసిరెడ్డి సన్మానించారు. అలాగే దాదాపు గంట సేపు తులసిరెడ్డితో ఏకాంతంగా రాజకీయ విషయాలపై చర్చించారు. అలాగే వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి విషయాలు కూడ చర్చించినట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలో వివేకానంద రెడ్డి హత్య జరిగిన తీరుపై ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలనే వాటిపై కూడ చర్చించినట్లు తెలిసింది. వివేకా కుమార్తె కాంగ్రెస్ పార్టీ పట్ల వైపే ఉండే విధంగా చర్చలు జరిగినట్లు సమాచారం. పులివెందుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే వాటిపై కూడ చర్చినట్లు సమాచారం. అనంతరం డాక్టర్ సునీతమ్మకు కాంగ్రెస్ నాయకులను తులసిరెడ్డి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్ రెడ్డి రాజా, బాలం సుబ్బరాయుడు, మాస్, అమర్, వెంకటేష్, ఉత్తన్న ప్రాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.